ఈనాడు
వికారాబాద్

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు



నిమజ్జన అవస్థలు

ఈసారి ఆశించిన మేరకు వర్షాలు కురవకపోవడంతో తాండూరులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అధికారులు తంటాలు పడుతున్నారు. కోట్‌పల్లి జలాశయం నుంచి నీటిని విడుదల చేసి, వాటిని ఆపడానికి కోకట్ వాగులో అడ్డంగా సిమెంటు బస్తాలు వేశారు.

మరిన్ని వివరాలు 2లో

మత్స్య పరిశ్రమ ప్రగతికి కృషి

మూడు జిల్లాల్లో 3.10 కోట్ల చేప పిల్లల పంపిణీ



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రూ.1000 కోట్లతో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఉచిత చేపపిల్లల సరఫరాపై అవగాహన సదస్సు నిర్వహించారు. మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు చినంగి వెంకటేశం ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ యేడాది రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు 3.10 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేస్తామన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 1350 చెరువులు, కుంటలను రూ.450 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు దిండి ద్వారా, తాండూరుకు పాలమూరు ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మిషన్ కాకతీయ కింద రూ.150 కోట్లతో చెరువులను అభివృద్ధి చేశామని, అలాగే రూ.15.64కోట్లతో పెద్ద చెరువు పెద్ద కాల్వను బాగు చేస్తున్నామన్నారు. మత్స్య కారులకు నాణ్యమైన చేపపిల్లలను అందివ్వాలని, చెరువులను కృష్ణా నీటితో నింపాలని సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ కోరారు. మత్స్యశాఖ జిల్లా ఎ.డి. రాజారాం, జిల్లా డైరెక్టర్ నాస మహదేవ్, ఇబ్రహీంపట్నం ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, జడ్పీటీసీ అయిలయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ భరత్‌కుమార్, తెరాస రైతు విభాగం అధ్యక్షులు మొద్దు అంజిరెడ్డి, కౌన్సిలర్లు బండి విజయనిర్మల, నీలం శ్వేత, గుంటి జ్యోతి పాల్గొన్నారు.

నల్ల మబ్బులు... దూది పింజెలు!

జిల్లాలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఈసారి కూడా అన్నదాతను ఆగమాగం చేశాయి. ఎన్నో ఆశలు పెట్టుకుని వరి సాగుకు సమాయత్తమైనా చివరకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఖర్చు చేసిన వేలాది రూపాయల పెట్టుబడులు చేతికందకుండా పోయాయి. ఖరీఫ్ సీజన్ సమయంలో ఊరించి మైమరిపించిన వాతావరణం చివరకు నిరాశనే మిగిల్చింది. చెరువులు, చిన్న తరహా జలాశయాలు, కుంటల కింద పోసుకున్న నారుమళ్లు పశువులకు ఆహారంగా మారగా ఇంకొన్ని చోట్ల దున్నేసి ప్రత్యామ్నాయంపై దృష్టి సారించారు. చివరకు తిండి గింజలమేరకైనా సాగు చేసుకుందామని ఆశపడినా భంగపాటే మిగిలింది. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా చెప్పుకోదగ్గ వర్షాలే లేవు. నిత్యం నల్లగా మబ్బులు పట్టడంతో అంతా నింగికేసి చూడటం, సాయంత్రానికి దూది పింజెల్లా తేలిపోతుండటంతో తెల్ల మొహం వేస్తున్నారు. ఇవీ వివరాలు...

- వరిపై ఆశలు వదులుకున్న రైతులు
- ఇప్పటికే చేసిన ఖర్చు వృథాయే



వెలవెలబోతున్న లఖ్నాపూర్ జలాశయం




పరిగిలో నారుమడిని దున్నుతున్న రైతు

న్యూస్‌టుడే, పరిగి

వికారాబాద్, తాండూరులో కొద్దిపాటిగా కురుస్తున్న వర్షాలు కూడా కొడంగల్, పరిగి నియోజకవర్గాల్లో పడటంలేదు. పక్షం రోజుల క్రితం వరకు పత్తి, మొక్కజొన్న, పెసర, మినుము, జొన్న, కంది తదితర పంటలు చాలావరకు ఎండుముఖం పట్టాయి. అదృష్టవశాత్తు సరిగ్గా ఇదే సమయంలో కురిసిన వానలు వాటికి జీవం పోశాయి. అప్పటి నుంచి తరచూ తేలికపాటి వర్షాలు పడటంతో ఎండిపోకుండా బతికాయి. జిల్లా వ్యాప్తంగా 1,73,760 హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాధారణ సాగు ఉండగా ఇప్పటివరకు సుమారు 1.50 లక్షల హెక్టార్లలో పంటలు సాగులో ఉన్నాయి. వరి సాధారణ సాగు 13,230 హెక్టార్ల విస్తీర్ణంకు సగానికి సగం పడిపోయింది. కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు ముదురు వరినాట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అది కూడా వద్దని వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తోంది. గత మూడు నెలలుగా వాతావరణ పరిస్థితులు రైతన్నలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. వానలు పడకపోవా అన్న ఆశతో పోసుకున్న నారుమళ్లు పనికి రాకుండా పోతున్నాయి. సరిగ్గా 25 రోజుల నారు వేయడం అన్ని విధాలుగా శ్రేయస్కరం. కానీ రెండున్నర నెలల మడులు పెరిగి **మిగతా 7 లో...**

తల్లీబిడ్డలకు భరోసా!

రాష్ట్ర ప్రభుత్వం తల్లీబిడ్డల సంరక్షణ కోసం జులైలో కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీంతో జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు గర్భిణుల తాకిడి పెరిగింది. ముఖ్యంగా తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గర్భిణులు, బాలింతలకు చికిత్స చేయడం వైద్యులకు తలకుమించిన భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో మాతా, శిశు సంరక్షణ కేంద్రం ఆశాకిరణంగా కనిపిస్తోంది. రానున్న నాలుగు నెలల్లోనే అందుబాటులోకి రానున్న ఈ ప్రత్యేక దవాఖానాపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...



మాతా, శిశు సంరక్షణ భవనంలో నిర్మాణంలో ఉన్న గదులు

- ☛ నాలుగు నెలల్లో ప్రత్యేక ప్రసూతి సేవలు
- ☛ అందుబాటులోకి రానున్న మాతా శిశుసంరక్షణ కేంద్రం

న్యూస్‌టుడే, తాండూరు

ప్రస్తుతం తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో ఒక ప్రసూతి కేంద్రం మాత్రమే ఉంది. ఇక్కడికి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన గర్భిణులు ప్రసవాలకు వస్తున్నారు. దీన్ని ప్రారంభించినప్పుడు నెలకు 180 మంది కాన్పులు చేయాలనే లక్ష్యం విధించగా ప్రస్తుతం ఏకంగా 440 వరకు చేస్తుండటం గమనార్హం. ఇందులో సుఖప్రసవాలు మూడు వందలకుపైనే ఉంటున్నాయి. శస్త్రచికిత్సలు వంద వరకు ఉంటున్నాయి. దవాఖానాపై ప్రజలకు అంతకంతకూ నమ్మకం పెరుగుతున్న విషయాన్ని గుర్తించిన వైద్యశాఖ మూడు సంవత్సరాల క్రితమే తాండూరులో ప్రత్యేకంగా మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా అనుమతి వచ్చింది. నిధులను సైతం విడుదల చేసింది.

మౌలిక వసతులకు పెద్దపీట

తాండూరులో మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి భవన నిర్మాణం, మౌలిక వసతులు, పరికరాల కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం రూ.20 కోట్లను విడుదల చేసింది. పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న విశాలమైన ప్రభుత్వ భూమిలో జి+1 విధానంలో 2015 సంవత్సరంలో భవనం పనులు చేపట్టారు. మొత్తంగా 68,619 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఇందులో 40,512 చదరపు అడుగులు గ్రౌండ్ ఫ్లోర్ ఉండగా... మొదటి అంతస్తులో 28,107 చదరపు అడుగులుగా విస్తీర్ణం ఉండనుంది. ప్రస్తుతం అరవై శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చిన నిధుల్లో నుంచి రూ.16.5 కోట్లను భవన నిర్మాణం, అంతర్గత రహదారులు, ప్రహరీ, మొక్కల పెంపకం, ఉద్యానం ఏర్పాటుకు ఖర్చు చేస్తున్నారు. మిగిలిన రూ.3.5 కోట్లను ఆస్పత్రిలో పరికరాల కొనుగోలు, ఫర్నీచర్ ఇతర సౌకర్యాల కోసం వినియోగించనున్నారు. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలని వైద్యశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా నిర్మిస్తున్న భవనంలో **మిగతా 7 లో...**



కోకట్ వాగులో తవ్విన గుంతలోకి వచ్చిన నీరు



తాండూరు రోడ్డు మీద గుంతలను పూడ్చి వేస్తున్న సిబ్బంది

గణపయ్యా... నీరేదయ్యా!

- ☛ తాండూరులో నేడే నిమజ్జనం
- ☛ బోసిపోయిన కాగ్నా వాగు
- ☛ కోట్‌పల్లి నుంచి నీటి విడుదల

న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో వాగులు, వంకలు నీళ్లు లేక కళాహీనంగా మారాయి. తాండూరులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయటానికి కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. పట్టణంలో మంగళవారమే నిమజ్జనం ఉండటంతో అధికారుల్లో ఉత్కంఠ నెలకొంది. తాండూరులో అయిదు రోజులకే నిమజ్జనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే పండగ రాకముందే కాగ్నా నది, యాలాల మండలం కోకట్ వాగుల్లో నిమజ్జనం చేసే ప్రాంతాన్ని ఖరారు చేస్తుంటారు. ఈసారి విగ్రహాలను ప్రతిష్ఠించి నాలుగు రోజులు పూర్తయినా... వాగుల్లో నీళ్లులేకపోవడంతో స్థలాన్ని ఎంపిక చేయలేకపోయారు. దాంతో అధికారులు, నిర్వాహకుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఎట్టకేలకు కొద్దోగొప్పో నీరున్న కోకట్ వాగులోనే నిమజ్జనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పురపాలక సంఘం అధికారులు ఆదివారం వాగులో యంత్రాలతో గుంత తవ్వారు. అదేసమయంలో కోట్‌పల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలారు. వచ్చే నీరంతా దిగువకు ప్రవహించకుండా ఉండేలా చూసేందుకు వాగులో అడ్డంగా ఇసుక బస్తాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

పట్టణంలో రోడ్లకు మరమ్మతులు

పట్టణంలో రోడ్ల మరమ్మతులను ముమ్మరం చేశారు. ఇటీవల కురుస్తున్న తేలికపాటి వర్షాలకు రహదారులన్నీ ఎక్కడిక్కడ ధ్వంసమవుతున్నాయి. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే మార్గాల్లోని రోడ్లను బాగు చేస్తున్నారు. ప్రధాన, ఇంతర్గత రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. పట్టణంలోని జిల్లా ఆస్పత్రి నుంచి మున్సిఫ్ కోర్టు మీదుగా ఆర్టీసీ బస్‌స్టేషన్ వరకు, ఇందిరాగాంధీ కూడలి నుంచి రైల్వే స్టేషన్, డీఎస్పీ కార్యాలయం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, శివాజీ కూడలి నుంచి సీతారాం పేట్, భద్రేశ్వర దేవాలయం నుంచి మహాత్మాగాంధీ కూడలి మీదుగా నిమజ్జన వాహనాలు వెళుతుంటాయి. అందుకే ఆయా రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేస్తున్నారు. గుంతల్లో కంకర, తారు వేసి పూడ్చి వేస్తున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లోని గుంతల్లో నిలిచిన నీటిని సైతం తొలగించారు.

ఆర్‌అండ్‌బీ రోడ్లకూ పూతలు

పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రోడ్లతోపాటు అంతర్గ రోడ్లను బాగు చేస్తున్నారు. ఇదే సందర్భంలో ఆర్‌అండ్‌బీకి చెందిన రోడ్లను సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. ఇందిరాగాంధీ కూడలి నుంచి అంబేద్కర్ కూడలి, చించోళి రోడ్డును బాగు చేస్తున్నారు. యాలాల మండలం కోకట్ గ్రామం సమీపంలోని వాగు వరకు ఉన్న రోడ్డును కూడా సరిచేస్తున్నారు.

౬౦౦ మందితో భారీ బందోబస్తు



మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్రుడు

తాండూరులో మంగళవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ రామచంద్రుడు తెలిపారు. ఈమేరకు పట్టణంలోని వినాయక మండపాల నిర్వాహకులతో సోమవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించటానికి అందరూ సహకరించాలని కోరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 600 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదనపు ఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఇద్దరు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోం గార్డులు, మహిళా పోలీసులు కలిపి 600 మంది వరకు విధుల్లో ఉంటారన్నారు. వీరితోపాటు సాయుధ పోలీసుల సహకారం తీసుకుంటున్నామన్నారు. విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో సీసీ కెమెరాలతో నిఘా పటిష్ఠం చేశామన్నారు. ప్రతి విగ్రహం వద్ద వీడియో చిత్రీకరణ ఉంటుందని, విగ్రహాలను తరలించే సమయంలో సమన్వయం, సమయ పాలన, సంయమనం పాటించాలని కోరారు. ఉదయం పది గంటల నుంచే విగ్రహాల తరలింపు ఊరేగింపు ప్రారంభిస్తే గ్రామాల నుంచి వచ్చేవారు ఊరేగింపు చూడటానికి, తిరిగి వెళ్లటానికి వీలు ఉంటుందన్నారు. ఊరేగింపులో ఎట్టి పరిస్థితుల్లో డీజేలను అనుమతించమని స్పష్టం చేశారు. వరుస క్రమంలో విగ్రహాలను తరలించాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షురాలు సునీత, హిందూ ఉత్సవ కేంద్ర సమితి కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు, ప్రతినిధి పాండు, పట్టణ సీఐ ప్రతాప్ లింగం, గ్రామీణ సీఐ సైదిరెడ్డి, ఎస్ఐ నాగార్జున మాట్లాడారు.

ఆత్కూర్ తండాలో జ్వరాలు

వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్న గిరిజనులు



జ్వరంతో బాధ పడుతున్న చిన్నారి వేదిత్



ఇంట్లోనే చికిత్స పొందుతున్న సేనాబాయి

పెద్దేముల్, న్యూస్‌టుడే: మండలంలోని ఆత్కూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గిరిజన తండాలో వారం రోజులుగా ప్రజలు విష జ్వరాలతో బాధ పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మధ్యవయస్కులు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ప్రతి రోజు అయిదుగురికిపైగా కొత్తగా జ్వరం బారిన పడుతున్నారు. స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలు వారికి చికిత్స చేస్తున్నారు. కొందరు నడవలేని స్థితిలో ఇళ్ల వద్దే చికిత్స పొందుతున్నారు. విపరీతమైన జ్వరంతో పాటు తల, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గ్రామం తాగునీరు, పారిశుధ్యం అధ్వానంగా ఉన్నాయి. అనుబంధ గ్రామం కావడంతో పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. తాగునీరు కలుషితం అవుతున్నా పైపులకు మరమ్మతులు చేయడం లేదని వాపోతున్నారు. తండాలో సేవాబాయి, శాంతిబాయి, కమ్లీబాయి, కుమార్, రాంకీబాయి, వేదిత్, కమ్లీబాయి, సీతాబాయి, రుక్కిబాయి, తదితరులు జ్వరాలతో బాధ పడుతున్నారని స్థానికులు తెలిపారు.



చికిత్స కోసం తాండూరు వెళ్లేందుకు బస్సు కోసం నిరీక్షణ

చిట్‌ఫండ్‌ల నమోదు స్థానికంగా నిర్వహించాలి

ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీకి వినతి



ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న జిల్లా చిట్‌ఫండ్ వ్యాపారులు

వికారాబాద్, న్యూస్‌టుడే: చిట్‌ఫండ్‌ల వ్యాపారాలకు సంబంధించిన కార్యకలాపాలను స్థానికంగానే నమోదు చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని తాండూరు, వికారాబాద్, కొడంగల్ వ్యాపారులు మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీకి సోమవారం వినతిపత్రం సమర్పించారు. 25 ఏళ్లుగా తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే వ్యాపారాల కార్యకలాపాలను నమోదు చేసుకునేవారని, ప్రభుత్వం తాజాగా విధించిన నిబంధనలతో హైదరాబాద్‌లోని మూసాపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి వస్తుందని వివరించారు. మూసాపేటలో ఉన్న రద్దీతో నమోదు చేసుకోవడానికి రెండు రోజులకు పైగా సమయం పడుతుందని, దీంతో తీవ్ర కాలయాపన జరిగి నష్టపోతున్నామని చెప్పారు. తాండూరు లేదా వికారాబాద్ జిల్లా కేంద్రంలో లావాదేవీల నమోదుకు అవకాశం కల్పించి ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా రిజిస్ట్రార్‌తో చరవాణిలో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కార్మికుల డిమాండ్లపై సుదీర్ఘ చర్చలు

- ☛ పదోన్నతి నిబంధనల సడలింపునకు ఆమోదం
- ☛ మిగతా వాటిపై అధ్యయనానికి కమిటీ

తాండూరుగ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)లో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లు ఎట్టకేలకు నెరవేరనున్నాయి. సోమవారం తాండూరు మండలం కరణ్‌కోట సీసీఐ కర్మాగారంలో జనరల్ మేనేజరు వివేక్‌కుమార్‌తో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య, శివన్న బృందంతో సుదీర్ఘంగా సాగిన చర్చలు ఫలప్రదమయ్యాయి. కార్మికులు అయిదు డిమాండ్లను ప్రస్తావించగా ప్రధానంగా గ్రేడ్ ప్రమోషన్లపై అధికంగా చర్చ జరిగింది. గతంలో పది నుంచి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి ధ్రువీకరణ పత్రాల ఆధారంగా కల్పించే పదోన్నతులను తాజాగా తొమ్మిదిన్నర సంవత్సరాలకు ఒకసారి, ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఇచ్చేందుకు జీఎం అంగీకరించారు. దీంతో 27 మందిని పదోన్నతులు వరించే అవకాశం దక్కింది. కార్మిక సంఘాలు ఎనిమిది సంవత్సరాలకు ఒకసారి పదోన్నతులు కల్పించాలని పట్టుబట్టడంతో దీనిపై అధ్యయనం చేసేందుకు హెచ్‌ఓడీ ఆధ్వర్యంలో కమిటీ వేసేందుకు జనరల్ మేనేజరు నిర్ణయించారు. ప్రక్రియను రెండు, మూడు రోజుల్లోనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్యాకింగ్ ప్లాంటు, సివిల్ సప్లైతోసహా మిగిలిన విభాగాల్లోని అర్హుల వివరాలను నమోదు చేయాలని నిర్ణయించారు. ఎనిమిదేళ్ల పదోన్నతుల అంశంపై మూడు వారాల అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని జీఎం వెల్లడించగా కార్మికసంఘాల నాయకులు అంగీకరించారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే రెండు వందల మందికిపైగా కార్మికులు లబ్ధి పొందుతారు. దీంతో కార్మికులు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. సీసీఐ ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదయ్య, జిల్లా అధ్యక్షుడు తివారి, జిల్లా సాధారణ కార్యదర్శి జగన్నాథ్, ఉపాధ్యక్షులు మక్బుల్, శివన్న, సంయుక్త కార్యదర్శులు కొమరయ్య, శంకర్, రాంసురేష్‌రాం, కోశాధికారి శైలేందర్‌సింగ్, సహకార్యదర్శి కమలాప్రసాద్, ఎంపీటీసీ వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీసీఐ సమావేశ మందిరంలో చర్చల వివరాలను వెల్లడిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య, చిత్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్‌కుమార్

పౌర పాత్రికేయం

మీ చేతిలో సెల్‌ఫోన్ ఉందా? ఎక్కువ మందిని ప్రభావితం చేస్తున్న అంశాలను, విభిన్నమైన చిత్రాలను క్లిక్ మనిపించారా? వాటిని మీ పేరు, ప్రాంతం తదితర వివరాలతో మీరూ 'ఈనాడు'కు పంపొచ్చు.

వాట్సాప్ నంబరు: 80085 73279



సగమే రహదారి

పెద్దేముల్ మండలం గాజీపూరు గ్రామంలోని అంతర్గ రహదారి సగమే ఉంది. మిగిలిన రహదారి అధ్వానంగా ఉంది. అంతేకాకుండా ఈ మార్గంలో ఓ గుంత ఉంది. దీంతో రాత్రివేళ ప్రమాదాలు పొంచి ఉన్నాయి.



గుంత పూడ్చరూ..!

పరిగి పట్టణంలోని ప్రధాన రహదారి మీదకు వచ్చే మలుపులో ఇలా వర్షం నీరు నిలుస్తోంది. ఈ గుంత పూడ్చకపోతే పెద్దగా అయ్యి మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

ఇళ్ల మధ్య చెరువు



కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామంలో ఇళ్ల ఎదుట సిమెంటు రోడ్డు వేశారు. అయితే... వాటి వెంట మురుగు కాల్వలు నిర్మించడం మరిచారు. ఇటీవల వర్షం కురవగా నీళ్లు వెళ్లేదారి లేకపోవడంతో ఇలా నిలిచిపోగా చెరువును తలపిస్తున్న రోడ్డు.

–అంజన్న, చెల్లాపూర్

ఎట్లా పోవాలే..!



పెద్దేముల్ మండలం గాజీపూరు గ్రామంలో అంతర్గత రోడ్డు దుస్థితి ఇలా ఉంది. అధికారులు స్పందించి గ్రామంలో రోడ్లు బాగు చేయించాలి

నడిచేది ఎలా?



పరిగి పట్టణంలోని బీసీ కాలనీలో నడిచేందుకు సైతం వీలు లేకుండా ఉన్న రోడ్డు.

కదలని మురుగు.. వదలని కంపు



పరిగి పట్టణంలోని బీసీ కాలనీలో మురుగు కాలువ దుస్థితి ఇలా ఉంది. దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – శ్రావణ్ కుమార్, పరిగి

వరాహాలు.. అనారోగ్య హేతువులు



వికారాబాద్ పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. ఆయా చెత్త కుప్పల్లో వరాహాలు చేరి చిందరవందర చేస్తున్నాయి

పూడిక తొలగేనా?



తాండూరు పురపాలక సంఘం ఒకటో వార్డులో మురుగు కాలువలో ఇలా పూడిక నిండిపోయింది.



నీరున్నా.. నిరుపయోగమే

వికారాబాద్‌లోని అనంతగిరి పల్లెలో ఓ చేతి పంపు ఇలా నిరుపయోగంగా వదిలేశారు. నీరున్న ఈ చేతిపంపును వినియోగంలోకి తీసుకువస్తే స్థానికంగా నీటి సమస్యలు తీరుతాయి.

కబ్జాకు అడ్డేదీ?

వికారాబాద్‌లోని అనంతగిరి పల్లిలో ప్రభుత్వ స్థలంలో ఇలా పశువుల పాక చేశారు.

– సుభాష్, వికారాబాద్



పరిగి

విద్యార్థి కమిటీ ఎన్నిక

మద్దూరు: విద్యార్థులు నాయకత్వ లక్షణాన్ని పెంచుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర విద్యార్థి కమిటీ సభ్యుడు రాము కోరారు. మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తిరుమలేష్, కార్యదర్శిగా సునీల్‌నాయక్, ఉపాధ్యక్షులుగా పవన్, రవి, నర్సింహ, సహాయ కార్యదర్శులుగా రాము, వెంకటేశ్, భాను, కార్యవర్గ సభ్యులుగా వివేక్ భీంరెడ్డి, వెంకటేశ్, శ్రవణ్, కిరణ్, పవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మల్లేష్, కాశీ, నాగచైతన్య, సురేష్, చంద్ర పాల్గొన్నారు.

సాక్షరభారత్ ఉద్యోగుల సమ్మె నోటీసు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: సాక్షరభారత్ కేంద్రాలను గ్రామాల్లో గ్రంథాలయాలుగా చేసి, సమన్వయకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి సమ్మె చేపట్టనున్నట్లు మండల సమన్వయకర్త హన్మయ్య, గ్రామాల్లోని సమన్వయకర్తలు సోమవారం తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో హరినందన్‌రావు, ఎస్సై వెంకటేశ్వర్లకు సమ్మె చేస్తున్నట్లు నోటీసులు అందజేశారు.

చిన్న సమస్యలు పరిష్కరిస్తే మేలు

నిరుపయోగంగా ట్యాంకు

బొంరెడ్డిపల్లి, కుల్కచర్ల గ్రామీణ : మండలంలోని బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలోని తాగునీటి ట్యాంకు వృథాగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా పాఠశాల ఆవరణలో ట్యాంకు వృథాగానే ఉందని, పాఠశాలలో ఉన్న బోరు మరమ్మతులకు గురికావడంతో పాఠశాలలో నీటి సమస్య ఏర్పడిందన్నారు. దీంతో విద్యార్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలల్లో నీటి వసతిని కల్పించాలని పలువురు కోరుతున్నారు.



బొంరెడ్డిపల్లి పాఠశాలలో వృథాగా తాగునీటి ట్యాంకు

పొంచి ఉన్న ప్రమాదం

రాంరెడ్డిపల్లి, కుల్కచర్ల గ్రామీణ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు పక్కనే ఉన్న నియంత్రిక ప్రమాదకరంగా మారింది. నియంత్రిక చుట్టూ చెట్లు, చెట్ల తీగలు అల్లుకుని ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు తెలియజేస్తున్నారు. నియంత్రిక పొలాలకు దగ్గర ఉండడంతో మూగ జీవాలు అటు వైపు వెళ్తే విద్యుత్తు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యుత్తు సిబ్బందికి సమస్యను విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి నియంత్రిక వద్ద చెట్ల తీగలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



రాంరెడ్డిపల్లి సమీపంలో ప్రమాదకరంగా నియంత్రిక

నీటి వసతి కల్పించాలి

ముజాహిద్‌పూర్, కుల్కచర్ల గ్రామీణ : మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని సందనిగడ్డ ప్రాథమిక పాఠశాలలో శౌచాలయాలు నిరుపయోగంగా మారాయి. శౌచాలయాలకు సక్రమంగా నీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా శౌచాలయాలను ఉపయోగించకపోవడంతో తలుపులు ఊడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో ఉన్న శౌచాలయాలకు నీటి వసతిని కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



సందడినిగడ్డలో ఉపయోగంలో లేని శౌచాలయాలు

వినియోగంలోకి తీసుకురావాలి

దీప్లానాయక్‌తండా, కుల్కచర్ల గ్రామీణ : సాల్వీడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని దీప్లానాయక్‌తండాలో తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ఏడాదిగా వృథాగా మారిన అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని తండా వాసులు పేర్కొంటున్నారు. తండాలో బోరు వేయించి ట్యాంకుకు నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అధికారులు దృష్టి సారించి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని తండా ప్రజలు కోరుతున్నారు.



దీప్లానాయక్‌తండాలో నిరుపయోగంగా మారిన ట్యాంకు

చిన్నారులకు తట్టు నివారణ టీకాలు



విద్యార్థులకు టీకా వేయిస్తున్న వైద్య సిబ్బంది

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : చిన్నారులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాల వేయించడంతో మంచి ప్రయోజనం ఉంటుందని కుల్కచర్ల వైద్యాధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామ పాఠశాలల్లో సోమవారం చిన్నారులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు వారికి తప్పకుండా ఈ టీకాను వేయించాలన్నారు. ఈ వ్యాధులతో చాలా మంది చిన్నారులు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో టీకాలను వేయించామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్‌లో విద్యార్థినికి టీకాలు వేస్తున్న సిబ్బంది

నిజాంపేట్ మేడిపల్లి(పూడూరు): మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థులకు టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ... తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ప్రభుత్వం టీకాలు వేయిస్తుందని, పాఠశాలలోని ప్రతి విద్యార్థికి అందించే విధంగా కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీమోద్దీన్ వైద్య సిబ్బంది ఉన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబరు 1వ తేదీన సామూహిక సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతునిస్తోందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు హన్మంతు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించిన ఘనత పీఆర్‌టీయూకే దక్కుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విపణి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండల విద్యాధికారి హబీబ్‌అహ్మద్, సహకార సంఘం డైరెక్టర్ నాగరాజు, గందె రాజప్ప, పరంధాములు, భాస్కర్, వెంకటాచారి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

పరిగి, న్యూస్‌టుడే: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండలంలోని సాక్షరభారత్ సమన్వయకర్తలు మండల అభివృద్ధి అధికారి కె.విజయప్పకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్తల సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ... గత ఆరేళ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నా తమకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అందరికీ సమాన పనికి సమాన వేతనం అందజేయాలని కోరారు. పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వివరించారు. నిరసనలో భాగంగా మంగళవారం నుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లు వివరించారు.

కుల్కచర్ల: తమ సమస్యల పరిష్కారానికి నేటి నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు మండల సాక్షర భారతి సమన్వయకర్తలు పేర్కొన్నారు. ఈ మేరకు కుల్కచర్ల మండల కేంద్రంలో ఎంపీడీఓ సురేష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సమన్వయకర్తలు మాట్లాడుతూ.. వయోజన విద్యాకేంద్రాలను మినీ గ్రంథాలయాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. నెల నెల సకాలంలో గౌరవ వేతనాలను అందించాలని కోరారు. ప్రమాద బీమా పాలసీని వర్తింపచేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను చేస్తున్నట్లు వివరించారు.



వినతి పత్రం అందజేస్తున్న సమన్వయకర్తలు



కుల్కచర్లలో..

మొక్కల పంపిణీ

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : మొక్కలు పెంచడంతో వర్షాలు కురుస్తాయని బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. మొక్కలను పెంచడంతో కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వివరించారు. చెట్లను నరికివేయడంతో వాతావరణ కాలుష్యం, వర్షాలు లేకపోవడం వంటి ఎన్నో చెడు పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు. పాఠశాల ఆవరణలో ప్రతి విద్యార్థి ఒక మొక్కను సంరక్షణ బాధ్యత చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మొగులయ్య, ఉపాధ్యాయులు సూర్య, మంగమ్మ, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు మొక్కలు అందిస్తున్న ఛైర్మన్, ఉపాధ్యాయులు

బ్రహ్మంగారి ఆలయంలో పూజలు



ఆలయ ఆవరణలో చేపడుతున్న హోమం

పూడూరు: పూడూరు సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. ప్రతి నెల అమావాస్య తర్వాత వచ్చే మొదటి సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చింతలపల్లికి చెందిన కుర్వ నర్సిములు దంపతులు హోమం నిర్వహించారు. ఇందులో భాగంగా గీతా పారాయణం, హోమం, భజనలు చేశారు. నిర్వాహకులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త రాములుచారి మాట్లాడుతూ... ఆలయానికి భక్తుల ఆదరణ పెరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని సూచించారు.

పరిగి

ప్రధాన మంత్రి ముద్ర యోజన కింద రుణాలు



మహిళలకు రుణపత్రాలు అందిస్తున్న డీజీఎం, సర్పంచి

దోమ, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక రుణాలు చెల్లించని మొండి బకాయిదారులు దరఖాస్తు చేసుకుంటే వన్‌టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించే అవకాశం కల్పిస్తామని ఎస్‌బీఐ డీజీఎం రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దోమ ఎస్‌బీఐ బ్యాంకులో డ్వాక్రా మహిళా సంఘాలకు ఎస్‌హెచ్‌జీ రుణాలు పొందేందుకు రుణపత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ... తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇక్కడ బ్యాంకు తరపున సోలార్ దీపాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం కింద అర్హులైన నిరుద్యోగ యువతకు రుణాలు అందిస్తామని తెలిపారు. తగినంత సిబ్బంది లేక డబ్బులు జమ చేయాలన్నా, తీసుకోవాలన్నా గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరగా... స్పందించిన ఆయన సిబ్బందిని పెంచడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పావలా వడ్డీ రావడం లేదని మహిళలు తెలుపగా ఈ అంశం బ్యాంకుకు సంబంధించినది కాదని వీబీకేలు, డీఆర్‌డీఏకు లెటర్ రాస్తే పావలా వడ్డీ ప్రభుత్వం నుంచి వస్తుందని సూచించారు. రైతులకు రుణ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని, ఆరోగ్య బీమా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేష్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ నర్సింహారెడ్డి, సర్పంచి నర్సింహులు, విజయరావు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్, ఏపీఎం బందెయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన

దోమ, న్యూస్‌టుడే: త్రీఆర్స్‌ను పక్కాగా అమలు చేయాలని విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. సోమవారం దోమ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు త్రీఆర్‌ఎస్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో వర్ణమాల, గణితంలో ఎక్కాలు, ఆంగ్ల పదాలు తప్పక నేర్పించాలని తెలిపారు. పలు అంశాలను ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పురందాసు, సీఆర్‌పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు విజయవంతానికి పిలుపు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సెప్టెంబరు 1వ తేదీన సామూహిక సెలవు కోసం ఎంపీడీవోకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు శ్రీనివాస్, సిద్దయ్య, మాణిక్యం మాట్లాడుతూ.. పాత పింఛను విధానాన్ని అమలు చేయాలన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి అందరు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

కుల్కచర్ల గ్రామీణ: సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీజీయూఎస్ అధ్యక్షుడు సూర్యనాయక్, కార్యదర్శి శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన పింఛన్ విధానం రద్దు చేస్తూ పాత విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగాల సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

గొర్రెల అపహరణ

మోత్కూర్, (దోమ), న్యూస్‌టుడే: 25 గొర్రెలు అపహరణకు గురైన సంఘటన దోమ పోలీసుస్టేషన్ పరిధిలోని మోత్కూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రాంచంద్రయ్య 25 గొర్రెలను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. సోమవారం ఉదయం గొర్రెలు కనిపించకపోవడంతో రాంచంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పింఛన్లు మంజూరు చేయాలి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ఎంపీటీసీలు, సర్పంచులకు పదవీ విరమణ తర్వాత పింఛన్లను ఇవ్వాలని కుల్కచర్ల ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్ సర్పంచులు రామలింగం, జానకీరాం, నర్సింహులు, ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గోడపత్రికను విడుదల చేసి మాట్లాడారు. పదవీ విరమణ అనంతరం శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులకు పింఛన్లను ఇస్తున్న ప్రభుత్వం తమకెందుకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా హన్మంతు (కుల్కచర్ల బాలుర ఉన్నత పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా వార్ల రాకేష్ (బండవెల్కిచర్ల ప్రాథమిక పాఠశాల), అసోసియేట్ అధ్యక్షుడిగా కే సురేష్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా రామేశ్వరి, కార్యదర్శిగా వెంకట్య, మహిళా కార్యదర్శిగా అపర్ణ, ఉపాధ్యక్షుడిగా బస్వరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు-2గా సుధాకర్ ఎన్నికయ్యారు.

సాగుకు సర్వం సిద్ధం

పూడూరు, న్యూస్‌టుడే:

ఎరువులు చల్లేందుకు ఇదే అదను

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్‌లో వేసిన పంటలు ఆశాజనకంగా మారాయి. దీంతో ఉత్సాహంతో ఎరువులు చల్లుతున్నారు. తెల్లవారితే చాలు పొలం పనుల్లో నిమగ్నమైపోతున్నారు. చినుకులను కూడా లెక్క చేయకుండా చిన్న, పెద్దలు పొలం బాట పడుతున్నారు.



మన్నెగూడ నుంచి ఎరువులు తరలిస్తున్న రైతులు

సంరక్షించే పనుల్లో...

సాగులో ఉన్న పంటలను సంరక్షించేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. నెల రోజుల కిందట వేసిన మొక్కజొన్న, ఇతర కూరగాయ పంటలు దెబ్బతింటున్నాయనే క్రమంలో వరుణుడు కరుణించడంతో ప్రస్తుతం పంటలకు జీవం పోసినట్లైంది. ఎక్కడ చూసినా పొలం పనులు జోరుగా సాగుతున్నాయి. పూడూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు ఈ సారి పత్తి పంటను గతేడాది కంటే అధికంగా సాగు చేశారని అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పంట పూత రావడంతో పాటు పిందెలు వస్తూ కాయలు పడుతున్నాయి. కలుపు నివారణ కోసం పంటచేనులో ఎద్దులతో దంతెలు పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు కలుపు నివారణ చేపట్టారు. చెట్లకు కొమ్మలు ఏపుగా వస్తుండడంతో విరిగిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. అధిక దిగుబడులు సాధించేందుకు మందులు పిచికారి చేయడం.. ప్రస్తుత తరుణంలో యూరియా చల్లడం వంటి వివిధ పనులు చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని రైతులు మన్నెగూడ, పరిగి, వికారాబాద్ వంటి సమీపంలోని దుకాణాలకు వెళ్లి అవసరమున్న ఎరువులను సమకూర్చుకుంటున్నారు. రవాణా పరంగా గ్రామాల్లోకి ఎరువుల బస్తాలను చేరవేసేందుకు ప్రైవేటు వాహనాలు, ఆటోలకు గిరాకీ పెరిగింది. మండల పరిధిలోని 22 పంచాయతీలకు గాను ఈ ఏడాది సుమారు 3,200 హెక్టార్లలో పత్తి పంట, మొక్కజొన్న 3వేల ఎకరాలలో ఇతర పంటలు సాగులో ఉన్నాయి.

పత్తికి యూరియా చల్లడం రెండోసారి

– భీమయ్య, రైతు మేడిపల్లికలాన్

ఈ ఏడాది నాలుగు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశా. వర్షాలు సకాలంలో కురుస్తుండడంతో పంట ఆశించిన స్థాయిలో ఉంది. నాణ్యత బాగుండాలని రెండు సార్లు యూరియాను చల్లాను. పూత రావడంతో పాటు కింది భాగంలో వచ్చిన కాయలు గట్టిపడుతున్నాయి. పురుగుల నివారణ కోసం తెగుళ్లను బట్టి మందులు పిచికారి చేస్తున్నా. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే మంచి దిగుబడులు వచ్చేందుకు అవకాశం ఉంది.



పొలం పనుల్లో కూలీలు

పత్తికి తెగుళ్లు సోకుతున్నాయి...

–జంగయ్య, మంచన్‌పల్లి

వారం రోజులుగా పత్తికి తెగుళ్ల కనబడుతున్నాయి. ఇప్పుడిప్పుడే కాయలు వచ్చే సమయంలో ఆకులు ముడతగా మారి మొక్క ఎదుగుదల తగ్గుతోంది. ఇప్పటికే రెండు సార్లు నివారణ కోసం మందులు కూడా పిచికారి చేయించాను. ఐదు ఎకరాల పంటకు సగానికి పైగా పంట దెబ్బతింది. అధికారులకు చెప్పినా సకాలంలో స్పందించడం లేదు.

రసాయన ఎరువులు మోతాదులో వాడాలి...

–రామ్మోహన్‌రావు, ఏవో

ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ పంటలను పరిశీలిస్తున్నా. వర్షాలు కురుస్తుండడం పంటకు ఎరువులను వేసేందుకు ఇదే సరియైన సమయం. గ్రామాల్లో రైతులు ఎక్కడ చూసినా ఎరువులు చల్లె పనుల్లో నిమగ్నమయ్యారు. మోతాదుకు మించి రసాయన ఎరువులను వాడవద్దు. రైతులు ఏదైనా సందేహం ఉంటే తమను సంప్రదించాలి.

ఘనంగా గణపయ్యకు పూజలు



పూజలో పాల్గొన్న ఎస్సై ఆంజనేయులు



విద్యార్థుల నృత్యాలు

పరిగి,న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు తమవంతు పాటుపడతామని నిరూపించారు పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నం.1 విద్యార్థులు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అందరూ రంగురంగుల వినాయకులను కొనుగోలు చేస్తూ పర్యావరణాన్ని విస్మరిస్తుంటారు. అయితే ఇక్కడ మాత్రం ఉపాధ్యాయుల కృషికి విద్యార్థుల సహకారం తోడవడంతో మట్టి వినాయకున్ని ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం సోమవారం సాయంత్రం పరిగికి సమీపంలోని చిన్నవాగులో విద్యార్థుల నృత్యాల మధ్య ఘనంగా నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గాంధీచౌక్‌లోనూ కాలనీ వాసులు గత ఐదేళ్లుగా మట్టి వినాయకున్ని ఏర్పాటు చేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీరిని ఉత్సవ కమిటీ నాయకులు అభినందించారు. వ్యవసాయ విపణిలో ఏర్పాటు చేసిన వినాయకుడు అందరిని ఆకట్టుకుంటున్నారు. వివిధ ప్రాంతాల్లో నిత్య పూజలతో స్వామిని కొలుస్తున్నారు.

కుల్కచర్ల: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు పూజలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండలంలోని రాంపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రతిష్ఠించిన వినాయకుడికి పాఠశాల విద్యార్థినులు ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం వేళల్లో వినాయక మండపాల ఆవరణలో కోలాటం, బతుకమ్మ, భజనలు చేశారు.

కుల్కచర్ల గ్రామీణ: అంతారం, పుట్టాపహాడ్, సాల్వీడ్, బొంరెడ్డిపల్లి గ్రామాలలో ప్రతిష్ఠించిన వినాయకులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి వివిధ రకాల తీపి వంటకాలను తయారు చేసి గణపతికి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం మండపాల చెంత భక్తుల సందడి కనిపిస్తోంది. సాయంత్రం వినాయకుడికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందజేస్తున్నారు. రాత్రి 10 గంటల వరకు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు భజన కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామాలలో గణపయ్య పాటలతో పండగ వాతావరణం నెలకొంది.

సోమన్‌గుర్తి(పూడూరు): మండల పరిధిలోని సోమన్‌గుర్తిలో రఘురాంరెడ్డి ఇంటి ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడిని స్థానిక ఎస్సై ఆంజనేయులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు ప్రత్యేక అర్చనలు చేయించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన వినాయకులకు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

వ్యక్తులపై కేసు

కొండాయపల్లి(దోమ), న్యూస్‌టుడే: ప్రతిష్ఠించిన రెండో రోజే గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు తరలించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నిరుడు నిమజ్జనోత్సవ సందర్భంగా రూ.25వేలకు వేలం పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. అయితే అప్పటి నుంచి ఆ వేలం డబ్బులు చెల్లించలేదు. వాటిని ఇవ్వమని యువజన సంఘం సభ్యులు ఇటీవల సదరు వ్యక్తిని కోరారు. అయితే డబ్బులు ఇవ్వకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే 26వ తేదీన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమను తరలించి నిమజ్జనం చేసేందుకు మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి అతను ప్రయత్నించారు. దీనిని గమనించిన స్థానిక యువకులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పక్కాగా చీరల పంపిణీ

పూడూరు: వచ్చే నెలలో చేపట్టనున్న బతుకమ్మ చీరల పంపిణీ పక్కగా నిర్వహించాలని తహసీల్దారు కిషన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని, సంఘంలో ఉండడంతో పాటు అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు సహకరించాలని కోరారు. ఎంపీడీవో సుధారాణి మాట్లాడుతూ... జాబితా అందరి సమక్షంలో ఉంచాలని ఎంపికలో ఎలాంటి లోపాలు ఉండవద్దన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ నర్సింహారెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పెసలను తూకం వేస్తున్న కార్మికులు

భారీగా పెసల విక్రయం

ఒకే రోజు అరకోటికి పైగా లావాదేవీలు

న్యూస్‌టుడే, తాండూరు

తాండూరు వ్యవసాయ విపణిలో ఒకే రోజు అరకోటికిపైగా విలువ చేసే పెసలను రైతులు విక్రయించారు. వానాకాలంలో సాగు చేసిన పెసర పంట దిగుబడులు రైతుల చేతికి అందడంతో విక్రయానికి తరలిస్తున్నారు. ఈనెల రెండోవారంలో పది, ఇరవై బస్తాల పెసలు మాత్రమే విక్రయానికి రాగా, ప్రస్తుతం వేల క్వింటాళ్ల విపణికి వస్తున్నాయి. తాండూరు డివిజన్‌లోని రైతులతో పాటు కొడంగల్ నియోజకవర్గం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులు పెసలను విక్రయానికి తీసుకువస్తున్నారు. సోమవారం ఒక్కరోజే 1098 క్వింటాళ్ల పెసలను రైతులు విక్రయించారు. ఒక్కో క్వింటాలుకు వ్యాపారులు గరిష్ఠంగా రూ.5,225, కనిష్ఠంగా రూ.3,800 సగటు ధర రూ.4,709 చొప్పున చెల్లించారు. విపణి సిబ్బంది సగటు ధరను లెక్క గట్టి విపణిలో జరిగిన పెసల విక్రయాల విలువ రూ.51,70,482గా తేల్చారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పెసలను వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ మిల్లులకు పంపించారు. ఇక మినుములు 147 క్వింటాళ్లు రైతులు విక్రయించారు. వీటి విలువ రూ.8,23,200గా విపణి సిబ్బంది లెక్కించారు. క్వింటాలు మినుములకు గరిష్ఠంగా రూ.5,950, కనిష్ఠంగా రూ.4,669, సగటు ధర రూ.5,600 చెల్లించారు. కందులు 111 క్వింటాళ్లు విక్రయమయ్యాయి. వీటి విలువ రూ.5,05,050గా ఉంది. క్వింటాలు కందులకు గరిష్ఠంగా రూ.4,703, కనిష్ఠంగా రూ.4,503, సగటు ధర రూ.4,550 వ్యాపారులు చెల్లించారు.



ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేసిన బస్తాలు

నేడు విపణికి సెలవు

తాండూరులో మంగళవారం వినాయక నిమజ్జనోత్సవం నేపథ్యంలో అధికారులు వ్యవసాయ విపణికి సెలవు ప్రకటించారు. దీంతో రైతులు విక్రయానికి ఉత్పత్తులు తరలించినా కొనుగోళ్లు జరగవని సిబ్బంది వెల్లడించారు. బుధవారం ఉత్పత్తుల విక్రయాలు తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

AYHC Pharmacy ప్రొడక్ట్స్ Hyderabad మెడికల్ షాప్స్ సప్లై/ కలెక్షన్ డిస్ట్రిబ్యూటర్స్ పెట్టుబడిపై 40% ఆదాయం 8500906282.

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ- మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ ప్రై॥ ✆ 90526 01493.

ప్లాస్టిక్ పరిశ్రమ- మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥ ✆ 82978 57530.

EDUCATION

B.Sc. (Agriculture) icar acredited low fee. Limited Seats. Ph.D. (Regular/Part Time) Cell: 79012 42909, 96761 18505.

FLAT FOR SALE

S.Ft 3,300/- లకే VJA బందరురోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్టుమెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 73372 43565, 94401 20033.

PLOT FOR SALE

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటిస్థలం హైదరాబాద్ (రామోజీ ఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లి॥టైటిల్ స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444.

JOBS

Urgently Require Delivery Boys For Secunderabad & Hyderabad Areas Salary Rs 12000/ Month + Fuel Rs 200/ Day and Mobile Rs 500/ Month. Ph: 9948433358

Nirmaan Is Hiring For Project Managers/ Coordinators (Nlg, Guntur, Hyd) 2-5 Yrs Exp. ✆ 9912456348, thehr.vhl@gmail.com

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com, web site: www.krushitek.com

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (MALES). ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ- 9030225252.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రిఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థలో టెలీకాలింగ్ చేయుటకు, చక్కగా మాట్లాడగల యువతులు కావలెను. జీతం 7 వేలు (నో టార్గెట్) + ఇన్సెంటివ్స్ & మార్కెటింగ్ డోర్ టు డోర్ బాయ్స్ కావలెను. SR నగర్ Ph: 8885262727.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 10 వేలు to 17 వేలు/ PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9553650060/ 9553632447

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

ENGINEERING

Wanted Sr Engineer Having Exp Above 4yrs Who Can Handle The Project Independently Ph: 8897489367, 8639510467.

SECURITY GUARDS

Wanted Freshers Security Guards for Hyd & Sec-Bad. Q: 10-Inter, Sal: 9K-15K & ESI+ PF+ Pension. ZV Consultancy, 040- 23563457/ 9063293457

సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, ఇంటర్/ డిగ్రీ: గార్డ్స్, SSC, 21-37 వయస్సు 5'8" ఎత్తు, మంచి దేహదారుఢ్యము కలవారు ప్రముఖ వాణిజ్య సంస్థకై తెల్లాపూర్ (బి.హెచ్.ఇ.ఎల్.) మరియు శ్రీనగర్ కాలనీ (పంజాగుట్ట) వద్ద పనిచేయుటకు కావలెను. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి. ఆకర్షణీయమైన జీతము, పి.ఎఫ్. ఇ.యస్.ఐ., బోనస్ & ఇన్సెంటీవ్స్ కలవు. అర్హులైన వారు వెంటనే 9963640077, 9010000750 నెంబర్లలో సంప్రదించగలరు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



వర్షంతో ఖరీఫ్ సాగుకు ఊతం!



వర్షం కురవడంతో జొన్న పంటకు కళ



వాడిన కందికి ఊపిరినిచ్చిన చినుకులు

న్యూస్‌టుడే, కొడంగల్, కోస్గి

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలకు ఊపిరి నింపాయి. భారీ వర్షాలు కాకపోయినప్పటికీ ప్రస్తుతం సాగు చేసిన పంటలకు కొంతమేర నీటి అవసరం తీరింది. కొడంగల్ నియోజకవర్గంలో ఎక్కువగా మెట్ట పొలాలు ఉండడంతో వర్షాలను ఆశిస్తూ ఎక్కువగా వర్షాధార పంటలను సాగుచేశారు. ఎక్కువగా కంది, జొన్న, మొక్కజొన్న, రాగులు, ఉలువలు సాగు చేశారు. వీటితో పాటు ఆరుతడి పంటలుగా పత్తి, కూరగాయలు, వేరుసెనగ పంటలు సాగు చేశారు. ఇక ఈ ప్రాంత వాసులు ఎంతో మక్కువగా వరిపంటను సాగు చేసుకుంటున్నారు. అయితే మొదట్లో ఆశాజనకంగా వర్షాలు కురవగా ఆతర్వాత అవి ముఖం చాటేశాయి. దీంతో ఎదిగే దశలో ఉన్న పంటలన్నీ నీటి కొరతతో వాడు ముఖం పట్టాయి. వర్షాభావ పరిస్థితులతో పంటలపై ఆశలు సన్నగిల్లిన సమయంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రైతుల్లో మళ్లీ ఆశలు కలుగుతున్నాయి.

● గత మూడు రోజులుగా ఓ మోస్తరు వర్షం కురుస్తూ ఉంది. నియోజకవర్గంలో శనివారం కురిసిన వర్షం రైతులకు ఊరటనిచ్చింది. కోస్గిలో 38.2 మి.మీ, దౌల్తాబాద్‌లో 29.2 మి.మీ, కొడంగల్‌లో 13.6 మి.మీ, బొంరాస్‌పేటలో 7.0 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. ఇప్పటికే రైతులు కంది, జొన్న, పెసర పంటలకు కలుపుతీత పనులు పూర్తి చేయగా, మొక్కజొన్న కంకులు పట్టేదశలో, కంది, జొన్న ఎదుగుతున్న దశలో ఉన్నాయి. పంటలకు గింజపట్టే దశ కీలకం కావడంతో ఈ సమయంలో తడి ఎంతో అవసరమని, అనుకూలంగా వర్షాలు కురిశాయని రైతులు అంటున్నారు.

భారీగా పడాలి

నియోజకవర్గంలో ఇప్పటికీ చెప్పుకోదగ్గ వర్షాలు కురవక పోవడంతో చెరువులు, కుంటలు నీరులేక వెలవెలబోతున్నాయి. వర్షాకాలం ప్రారంభంలో కురిసిన వర్షాలకు మద్దూరు, దౌల్తాబాద్ మండలాల్లో కొన్ని చెరువులు, కుంటల్లోకి నీరు చేరింది. ఆ తర్వాత వర్షం కురవకపోవడంతో ఉన్న నీరు సైతం తగ్గిపోయింది. వాయుగుండం, ఉపరితల ఆవర్తనం వంటి చర్యలతో ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు తీవ్ర నిరాశనే మిగులుతుంది. ఇప్పటికే బోరుబావుల్లో నీటిమట్టం తగ్గిపోయిందని, కొద్ది పాటి వరిపంటకైనా సాగు నీరు అందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వర్షాలు కురిసి, చెరువులు కుంటలు నిండితేనే ప్రయోజనం కలుగుతుందని, భూగర్భజల మట్టం పెరిగి, రెండో పంటకు అవకాశం కలుగుతుందని రైతులు ఆశిస్తున్నారు.

18 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

3 లక్షల మందికి ఇచ్చేందుకు ప్రణాళికలు ● జిల్లా పాలనాధికారిణి దివ్య

తాండూరు పట్టణం: మహిళకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పాలనాధికారిణి దివ్య తెలిపారు. తాండూరులోని ఉపపాలనాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. వచ్చే నెల 18 నుంచి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 18,19,20 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా చీరల పంపిణీ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. మొదటిదశలో ఆహార భద్రత కార్డులు ఉన్న మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులతో పాటు చిరునామా కోసం ఆధార్ కార్డులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే చీర ఇస్తామన్నారు. జిల్లాలోని తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో మూడు లక్షల మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని అంచనా వేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో చీరల నిల్వ కేంద్రం ఏర్పాటు చేస్తామని, వీటిని సెప్టెంబరు 15లోపు ఖరారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

హరితహారంలో రైతుల భాగస్వామ్యం.. రెండో విడత హరితహారం కార్యక్రమంలో రైతులను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నేరుగా మొక్కలు అందజేస్తామన్నారు. రైతులకు టేకు కాండాలు అందజేస్తామన్నారు. రైతుల సహకారంతో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 లక్షల టేకు కాండాలను పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 46లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

1300 సంఘాలకు గొర్రెల పంపిణీ.. జిల్లాలో 10,854 గొర్రెల పెంపకందార్ల సంఘాలకు రాయితీపై గొర్రెలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించామని అందులో ఇప్పటికే 1300 సంఘాలకు గొర్రెలను పంపిణీ చేసినట్లు కలెక్టరు తెలిపారు. గొర్రెల పంపిణీ బషీరాబాద్ మండలంలోని కొర్విచెడ్ గ్రామంలో పూర్తి చేసినట్లు తెలిపారు. దోమ, మర్పల్లి, బొంరాస్ మండలాల్లో లబ్ధిదారులను గుర్తించామని, తర్వాత వికారాబాద్, కొడంగల్, పెద్దేముల్, కోట్‌పల్లి, పూడూరు మండలాల్లోని లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. గుర్తించిన సంఘాలకు బీజాపూరు, షోలాపూర్ వంటి ప్రాంతాల నుంచి గొర్రెలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపపాలనాధికారి సందీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ జాన్సన్ పాల్గొన్నారు.

సివిల్ తగాదాలను న్యాయస్థానంలోనే పరిష్కరించుకోవాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్, న్యూస్‌టుడే: సివిల్ తగాదాలపై ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, వీటిని న్యాయస్థానంలోనే పరిష్కరించుకోవాలని జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ సూచించారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా ఎనిమిది అర్జీలను ఆమె స్వీకరించారు. సివిల్ సంబంధితమైనవి రావడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్‌ఠాణాల రక్షకభట నిలయాధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు.

★ నవాబుపేట మండలానికి చెందిన బి.గోపాల్ తుపాకి అనుమతి(లైసెన్స్) రెన్యూవల్ కోసం అర్జి సమర్పించారు. ★ కొడంగల్‌కు చెందిన విజయవర్ధన్ భూ తగాదాపై విన్నవించారు. ★ పెద్దేముల్‌కు చెందిన శ్రీకాంత్ పోలీసు ప్రత్యేక విభాగం(ఎస్‌బీ) వారితో విచారణ చేయించి ధ్రువపత్రం ఇవ్వాలని కోరారు. ★ మహిళా పోలీస్‌ఠాణాకు సంబంధించిన సమస్యపై మహిళ వినతి సమర్పించారు. ★ వేధింపులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయాలని ఓ మహిళ విన్నవించారు. ★ పరిగికి చెందిన కృష్ణ భూ తగాదాను పరిష్కరించాలని కోరారు. ★ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి రూ.60 వేలు తీసుకొని మోసగించారని, తనకు న్యాయం చేయాలని పరిగికి చెందిన శివకుమార్ ఫిర్యాదు చేశారు. ★ తాండూరు మండలానికి చెందిన నర్సింలు భూ తగాదా విషయమై ఫిర్యాదు చేశారు.

దివ్యాంగుల కుటుంబాలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఆనంద్ డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో సమితి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సదరం శిబిరాన్ని వికారాబాద్‌లో ఏర్పాటు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, సుదర్శన్, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: కేజీబీవీ ఉపాధ్యాయులకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరత్నం, మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిపాలనా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీ ఉపాధ్యాయ, సిబ్బందికి 2015 పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా కేజీబీవీ ఉపాధ్యాయులకు సెలవులు మంజూరీ చేయాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలన్నారు. వేసవిలో వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. ఆదివారం విధులకు హాజరైన ఉపాధ్యాయులకు మరుసటి రోజు సెలవు ఇవ్వాలన్నారు. వేతనంలో కూడిన ప్రసూతి సెలువులు మంజూరు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పాలనాకార్యాలయలో డీఆర్‌ఓ సంధ్యారాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబివీపీ ఉపాధ్యాయులు నవీన, నజ్మా, స్వప్న, భాగ్యమ్మ, శైలజ, ప్రశాంత, అనిత, శ్వేత, అనురాధ, పద్మావతి, గోపమ్మ, నీరజ, స్వప్నరాణి, శిరీష, భాగ్యమ్మ, కల్పన, సంధ్య, మంజుల, రజిత, శ్రీలత, నిర్మాల, లీల, శశికళ పాల్గొన్నారు.

దళితులపై దాడులకు నిరసనగా నవంబరులో జాతీయ సదస్సు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా డా.బీఆర్.అంబేడ్కర్ మనుమడు ప్రకాష్ అంబేడ్కర్ నేతృత్వంలో దళిత్ స్వాభిమాన్ సంఘర్ష్ ఆధ్వర్యంలో తమిళనాడులోని మధురైలో నవంబరు 4,5,6 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డీఎస్ఎంఎం) జాతీయ సమన్వయకర్త ఎం.శ్రీనివాసరావు తెలిపారు. సదస్సులో అన్ని దళిత, ప్రజా సంఘాలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సుందరయ్య కళానిలయంలో డీఎస్ఎంఎం కేంద్ర కమిటీ సమావేశాల ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో భాజపా అధికారం చేపట్టినప్పటి నుంచి గోరక్షా, పరువు హత్యల పేరిట పశ్చిమ్ బంగ, హర్యానా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో దాడులు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న 13 మంది దళితులు హత్యకు గురయ్యారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేములను ఎస్సీగా గుర్తించకుండా రూపన్‌వాలా కమిషన్ ఏకపక్షంగా నివేదిక ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని ఎత్తివేయడం దుర్మార్గమన్నారు. డీఎస్ఎంఎం జాతీయ కన్వీనర్ రాధాకృష్ణన్, మమత, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, స్కైలాబ్‌బాబు, పీఆర్‌ఎస్‌ఎస్ సంఘం కో కన్వీనర్ జాన్‌వెస్లీ మాట్లాడారు.







చికిత్స పొందుతున్న విద్యార్థులు వినోద్, మీనా, నందిని, శిరీష, వినోద్

ఆటో బోల్తా.. ఐదుగురు విద్యార్థులకు తీవ్రగాయాలు

బషీరాబాద్, న్యూస్‌టుడే: సైకిల్‌పై ఎదురుగా వెళుతున్న విద్యార్థిని రక్షించే క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బషీరాబాద్ మండలం కాశింపూరు-గొట్టిగకుర్దు మార్గమధ్యలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. బషీరాబాద్ మండలం బాద్లాపూర్ తండాకు చెందిన మోహన్, కుర్శీబాయి కుమారుడు వినోద్ (7వతరగతి), బాబు, గంగూబాయి కూతురు మీనా (8వతరగతి), తౌర్యా, పద్మల కూతురు నందిని (8వతరగతి), ప్రకాష్, రేణుకాబాయి కూతురు శిరీష (7వతరగతి), అదే గ్రామానికి చెందిన మరో విద్యార్థి వినోద్ (9వ తరగతి) గొట్టిగకుర్దు ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం పాఠశాల వదిలిన తరువాత ఎనిమిది మంది విద్యార్థులతో ఆటో బాద్లాపూర్‌కు బయలుదేరింది. కాశింపూరు శివారు వద్దకు రాగానే ఆటో ముందు సైకిల్‌పై వెళుతున్న వినోద్ ఒక్కసారిగా కుడివైపునకు మళ్లాడు. దీంతో అప్రమత్తమైన ఆటో డ్రైవరు సైకిల్‌ను తప్పించే క్రమంలో అదుపు తప్పి ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న వినోద్, మీనా, నందిని, శిరీషలకు తీవ్రగాయాయ్యాయి. సైకిల్‌పై వెళ్తున్న విద్యార్థి వినోద్‌కు తలకు గాయమైంది. స్థానికులు వెంటనే విద్యార్థులను చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవికాంత్, విఠల్‌గౌడ్, నర్సింహారెడ్డి, మహేష్‌కుమార్, ఎంఈఓ నర్సింగ్‌రావు ఆస్పత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడి దగ్గరుండి వైద్యం చేయించారు.

ఉస్మానియా ఆసుపత్రిలో విద్యుదాఘాతం

బేగంబజార్, న్యూస్‌టుడే: ఉస్మానియా ఆసుపత్రి కులీకుతుబ్‌షా భవనంలో విద్యుదాఘాతంతో నెఫ్రాలజీ విభాగాధిపతి కార్యాలయంలోని ఏసీ యంత్రం దగ్ధమైంది. ఉవ్వెత్తున మంటలు, దట్టమైన పొగ ఎగిసి పడటంతో రోగులు, వారి సహాయకులు భయంతో ఉరుకులు, పరుగులు తీశారు. వివరాలిలా ఉన్నాయి... భవనం మూడో అంతస్తులో నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ మనీషా సహాయ్ కార్యాలయం ఉంది. సోమవారం ఉదయం వార్డుల్లో ఓపీ రోగులను పరీక్షించిన అనంతరం ఆమె కార్యాలయానికి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర ఆర్ఎంవోలు భవనంలోని వార్డులకు రావడంతో ఆమె కార్యాలయానికి తాళం వేసి రెండో అంతస్తులోకి వెళ్లారు. ఈ సమయంలో కార్యాలయం నుంచి మంటలు, పొగ వస్తున్నట్లు నాలుగో తరగతి సిబ్బంది సమాచారం అందించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఆనుకునే వార్డులు ఉన్నాయి. ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్న రోగులు.. వారి సంబంధీకులు మంటలను గమనించి వెంటనే గ్రౌండ్‌ఫ్లోర్‌లోకి పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక ఇతర రోగులు సైతం భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు గౌలిగూడ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి నెఫ్రాలజీ విభాగ కార్యాలయానికి విద్యుత్తు సరఫరాను నిలిపివేయించారు. కార్యాలయం తెరిచి లోనికి వెళ్లిన సిబ్బంది అద్దాల కిటికీలను పగులగొట్టారు. దీంతో పొగ బయటకు వ్యాపించింది. ఇంతలో అగ్నిమాపక వాహనం చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలిని సూపరింటెండెంట్ డాక్టర్ జీవీఎస్ మూర్తి తదితరులు సందర్శించారు.

తల్లీబిడ్డలకు భరోసా!

(మొదటిపేజీ తరువాయి) ఆరు వార్డుల్లో వంద పడకలను ఏర్పాటు చేస్తారు. చిన్నపిల్లలకు రెండు వార్డుల్లో 17 పడకలు ఉంటాయి. తల్లులు పిల్లలకు పాలివ్వడానికి(మదర్‌ఫీడింగ్) సంబంధించి ఏడు పడకల గదిని ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో తొమ్మిది ప్రసూతి గదులు, మూడు శస్త్రచికిత్సల గదులు, ప్రయోగశాల, వైద్యుల గది ఉంటాయి. ప్రసవాలు అయిన తర్వాత బాలింతలు ప్రత్యేకంగా చికిత్సలు పొందడానికి మొదటి అంతస్థులో ఆరు వార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఆస్పత్రికి వచ్చే గర్భిణుల్లో ఎవరికైనా ఎయిడ్స్, ఇతర ప్రాణాంతక వ్యాధులు ఉంటే... వారికి ప్రత్యేకంగా చికిత్స చేయడానికి మరో అయిదు వార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఔట్ పేషంట్లను పరీక్షించడానికి గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవి కాకుండా వార్డుల వారీగా మరుగుదొడ్లు, స్నానాల గదులను నిర్మిస్తున్నారు.



తాండూరులో నిర్మాణంలో ఉన్న మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి

వైద్య సిబ్బంది నియామకాలు పూర్తి

మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో సేవలందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు నెల రోజుల క్రితమే పూర్తయ్యాయి. ఇద్దరు స్త్రీవైద్య నిపుణులు, ఇద్దరు మత్తు వైద్యులు విధులు నిర్వహిస్తారు. వీరిలో ఒక వైద్యుడికి సంబంధించిన నియామక ప్రక్రియ పూర్తయింది. మిగిలిన ముగ్గుర్ని తీసుకోవాల్సి ఉంది. మొత్తం 20 మంది నర్సులు, ఇద్దరు ల్యాబ్‌టెక్నీషియన్లు, ముగ్గురు ఆపరేషన్ థియేటర్ సహాయకులు, నలుగురు వార్డు బాయ్‌లను తీసుకున్నట్లు తాండూరులోని జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ భాగ్యశ్రీ ఖర్‌గౌడ్ తెలిపారు.

ఏడాది చివరికి అప్పగించేస్తాం

–సత్యనారాయణ, డీఈఈ, జిల్లా టీఎస్ఎంఎస్ఐడీసీ

తాండూరులో మాతా, శిశు సంరక్షణ భవనం పనులను ఈ ఏడాది చివరి నాటికల్లా అన్ని హంగులతో పూర్తిచేస్తాం. ప్రహరీ, మురుగు నీటి వ్యవస్థకు సంబంధించిన పనులు జరగాల్సి ఉంది. భవనం అంతర్భాగంలోనూ వివిధ విభాగాలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణం పూర్తి కాగానే వైద్య సేవలు నిర్వహించడానికి సంబంధిత అధికారులకు అప్పగిస్తాం. బహుశా కొత్త ఏడాది ప్రారంభంలో చికిత్సలు ప్రారంభం కావచ్చు.

నల్ల మబ్బులు... దూది పింజెలు!

(మొదటిపేజీ తరువాయి) పెద్దగా మారి అక్కడే పిలకలు పెడుతున్నాయి. ఇక లాభం లేదనుకుని ఆశలు వదులుకున్న కర్షకులు కంటతడి పెడుతూ వాటిని దున్నేస్తున్నారు. దాదాపు వరిసాగు పూర్తిగా ఇక ఆగిపోయినట్లే. ఇప్పుడు కరవు తీరా వానలు పడినా ఫలితం లేదని చెబుతున్నారు. బోరు బావులు నీరు లేక బావురుమంటున్నాయి. రోజురోజుకూ ఎండల తీవ్రత కూడా పెరుగుతుండటంతో వాటిలో ఉన్న నీటి మట్టం మరింత లోతుకు పడిపోతోంది. ఒక్కో రైతు బోర్లను 500 అడుగుల లోతు వరకు మోటార్లను దించుతూ నీటిని తోడేయాల్సి వస్తోంది. అవి కూడా ఆపిఆపి పోయడంతో మడులకు నీటి పంపిణీ సవ్యంగా జరగక పడరాని పాట్లు పడుతున్నారు. తమ ఇంటి అవసరాల కోసం తిండి గింజలు అందుతాయని భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిఏటా కరవు పరిస్థితులు వెంటాడటంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తీసుకున్న రుణాలను రద్దు చేస్తేనే కరవు బారి నుంచి బయటపడతామని అంటున్నారు.

పశువులకు మేపాల్సి వచ్చింది

–నర్సింహులు, కొడంగల్

మాకున్నది మూడెకరాల విస్తీర్ణంలో ఎకరంలో కంది, మరో ఎకరంలో మొక్కజొన్న పంటలను సాగు చేశాం. ఇంకో ఎకరం విస్తీర్ణంలో బోరు కింద వరి సాగు చేసేందుకు నారు మడిని పోసుకున్నా. రెండు నెలలపాటు కళ్లలో వత్తులు పెట్టుకుని ఆకాశంవైపు చూడాల్సి వచ్చింది. కానీ... వరుణ దేవుడు కరుణించకపోవడంతో చివరకు పశువులకు మేతగా వాడాల్సి వచ్చింది. కరవు పరిస్థితుల్లో అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి.

వరి జోలికి వెళ్లొద్దు

–నగేష్‌కుమార్, సహాయ సంచాలకులు



ఉన్న నీటిని పరిరక్షించుకోవడం ప్రధాన కర్తవ్యం. అన్ని పంటల కన్నా వరికి ఎక్కువ నీటి వినియోగం అందరికీ తెలిసిందే. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకునేందుకు దృష్టి సారించాలి. వీలైనంతమేరకు సూక్ష్మ, తుంపర పరికరాలతో సేద్యం అన్ని విధాలుగా శ్రేయస్కరం. వరి నారుమళ్లు ఉన్నా సాగు చేయడం వృథా ప్రయాసే. వేసవిలో రైతులు తమతమ కమతాల్లో ఎక్కువగా ఇంకుడు గుంతలు తవ్వాలి. ప్రకృతి ప్రసాదించే ప్రతినీటి బొట్టును ఎక్కడికక్కడ ఇంకే విధంగా చర్యలు తీసుకుంటేనే కొంతైనా కరవును జయించవచ్చు.



ఖాళీల వేదన..

బోధన నిర్వేదన

పాఠశాలల్లో ఉనికి కోల్పోతున్న మాతృభాష

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

రామాయణం.. మహాభారతం.. ఇతిహాసాలు వంటి మహా కావ్యాలను తెలుగులో అనువదించారు. ఎంతో గొప్ప సాహిత్యం తెలుగులో అందుబాటులో ఉంది. ఇలాంటి తెలుగు భాషను భవిష్యత్తు తరాలకు అందించాల్సి పాఠశాలల్లో భాషా బోధన కుంటుపడుతోంది. సంవత్సరాల తరబడి తెలుగు భాషోపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులు మాతృభాషపై పట్టుసాధించలేని పరిస్థితి ఎదురవుతోంది. గిడుగురామమూర్తి జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలో తెలుగు భాషోపాధ్యాయుల ఖాళీలపై 'న్యూస్‌టుడే' కథనం.

జిల్లాలో వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని 18 మండలాల్లో 1075 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1.22 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నారు. జిల్లాలోని 184 ఉన్నత పాఠశాలల్లో తెలుగు బోధించేందుకు గ్రేడ్ వన్ ఉపాధ్యాయుల్ని నియమించారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు పాఠాలు చెప్పేందుకు గ్రేడ్ టు ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో మాత్రం అందుకు భిన్నంగా తెలుగు బోధించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు లేరు. సామాన్య, గణితం, సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకే తెలుగు బోధించే బాధ్యతలు అప్పగించారు. దీంతో ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తెలుగు భాషపై పట్టు సాధించలేకపోతున్నారు. ఉన్నత పాఠశాలలకు వచ్చినప్పటికీ తెలుగు రాయడం, చదవడం రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

కర్ణాటకలో ఇలా..

జిల్లాకు సరిహద్దునున్న కర్ణాటక రాష్ట్రంలో మాతృభాష కన్నడ బోధించేందుకు ఉన్నత పాఠశాలల మాదిరి ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. దీంతో తమ మాతృభాషలో అక్కడి విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. అదే వికారాబాద్ జిల్లాలోని పద్దెనిమిది మండలాల్లో 774 ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు గణిత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులే బోధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల విషయానికొస్తే తెలుగు వర్ణమాల సైతం పూర్తి నేర్పడం లేదు. ఆయా పాఠశాలలో చేరి నాలుగు సంవత్సరాలు గడిచినా కనీసం తెలుగు అక్షరాలు గుర్తించలేని పరిస్థితి నెలకొంటోంది.

ఖాళీలు ఇలా..

ఉన్నత పాఠశాలల్లో తెలుగు బోధించేందుకు గ్రేడ్ వన్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రేడ్ టు స్థాయిలో ఉపాధ్యాయుల్ని నియమించాల్సి ఉంది ఆయా పోస్టులు జిల్లాలో సుమారు 180 ఖాళీగా ఉన్నాయి. వీరిస్థానంలో విద్యా వలంటీర్లను నియమించి నెట్టుకొస్తున్నారు. అరకొర వేతనాలతో పనిచేస్తున్న ఈ వలంటీర్లు మాతృభాష బోధన మొక్కుబడిగా సాగిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో అసలు తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడం, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లోనూ పోస్టులు భర్తీ చేయకపోవడం విద్యార్థుల మాతృభాషాభివృద్ధికి అవరోధంగా నిలుస్తుంది.



ప్రోత్సాహానికి నిధుల్లేవు

పాఠశాలల్లో గణితం, సామాన్య శాస్త్రం బోధించేందుకు ఏటా ప్రభుత్వం వేల రూపాయలు మంజూరు చేస్తోంది. దీంతో ఆయా పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బాగా బోధించేందుకు దోహదపడుతోంది. విద్యార్థులకు అవసరమైన బోధన సామగ్రి కొనుగోలు చేసి పాఠాలు బోధిస్తుండటంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు నేర్చుకుంటున్నారు. అదే మాతృభాష అయిన తెలుగు బోధనకు పైసా విదల్చడం లేదు. కేవలం పాఠ్యపుస్తకాల సరఫరాతోనే సరిపెడుతున్నారు. దీంతో ఉపాధ్యాయులు సైతం కేవలం తెలుగు పాఠాల బోధనకే పరిమితమవుతున్నారు. నిధుల కేటాయింపులుంటే విద్యార్థులకు తెలుగు పద్యాల పోటీలు, ప్రహేళికలు, శుద్ధలేఖనం, వ్యాసరచన వంటి పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆస్కారముంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో తెలుగు భాషాభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.



అమ్మభాష.. అందరి శ్వాస..!

తెలుగు... దక్షిణ భారత భాషా కుటుంబంలో అగ్రగామి. ఎంతో వైవిధ్యం.. మరెంతో ఔన్నత్యం కలిగిన భాష మనది. పరభాషా వ్యామోహంలో పడి అమ్మ లాంటి తెలుగు భాషను చిన్న చూపు చూసే ధోరణి పెరిగిపోయింది. తెలుగు వారైన ప్రతి ఒక్కరూ భాష పట్ల ఆసక్తిని, అభిరుచిని, అభిమానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనకు ఒక గుర్తింపు, గౌరవాన్ని ఇచ్చిన మన భాషను మనమే కాపాడుకోవాలి.

- తెలుగు పరిరక్షణకు సాహితీ సమితి కృషి
- నేడు మాతృ భాషాదినోత్సవం



మాతృ భాష ద్వారా విద్య బోధిస్తేనే ప్రయోజనం ఉంటుంది. అదీ వ్యవహారిక భాషపై ఉండాలి.

– గిడుగు రామమూర్తి

న్యూస్‌టుడే, వికారాబాద్

తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కినా ఆశించిన స్థాయిలో భాషా పరిరక్షణకు కృషి జరగడం లేదు. ఇది భాషాభిమానులకు చేదు గుళికే. ఇంటిలో, విద్యాలయలంలో, సమాజంలో మాతృభాష ద్వారానే మమతానురాగాలు, మానవీయ మూల్యాలు, శాస్త్రీయ విషయాలు వ్యక్తపరచవచ్చు. శ్రీ సరస్వతి శిశుమందిరం వంటి విద్యాలయాలు తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. మాతృభాష ద్వారానే సమాజంలో సంఘటిత శక్తి నిర్మాణమవుతుందని గురించిన పలువురు వికారాబాద్ కేంద్రంగా 47 సంవత్సరాలుగా జిల్లా సాహితీ సమితి, రచయితల సంఘం తరఫున భాషాభిమానాన్ని చాటుతున్నారు.

ఏటా పోటీలు..

ఈ సంఘాలు ఏటా తెలుగు భాషపై ఆసక్తి పెంపొందించడానికి విద్యార్థులకు సాహితీ క్విజ్, పద్య కంఠస్థ పోటీలు, కవి సమ్మేళనాలు, విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు, సదస్సులు, పుస్తక ప్రచురణలు, ఉత్తమ గ్రంథాలకు పురస్కారాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, కవితా పోటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 91 కవి సమ్మేళనాలు, అష్టావధానాలు నిర్వహించి తమప్రత్యేకను చాటారు. తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఇతర సంస్థలకు తోడ్పాటునందిస్తున్నారు. నేడు 'తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా తెలుగు భాష పరిరక్షణకు చేయాల్సిన కృషిని పలువురు సాహితీ సమితి ప్రతినిధుల మాటల్లోనే..



సాహితీ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యాల పోటీ (పాత చిత్రం)

తెలుగు వెలగాలంటే ఇలా చేయాలి

– కృష్ణగౌడ్, భాషోపాధ్యాయుడు, అధ్యక్షుడు, జిల్లా సాహితీ సమితి



- తెలుగు రాష్ట్రాల్లో ప్రతి కుటుంబం ఇంటిలో తెలుగు భాషలోనే మాట్లాడాలి. తెలుగు పద్యాలు, సామెతలు, జాతీయాలు వాడుక భాష కావాలి.
- పాఠశాల విద్య పూర్తిగా మాతృభాషలోనే కొనసాగాలి.
- అన్ని విద్యాలయాల్లో ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తెలుగును ప్రథమ భాషగా బోధించాలి.
- సంస్కృతో సంబంధం లేకుండా ప్రాచ్య కళాశాలలన్నింటినీ నడిపించాలి. ఇది వరకు మూసివేసిన వాటిని పునరుద్ధరించాలి.
- స్థానిక సంస్థల వ్యవహారమంతా తెలుగులోనే సాగాలి.
- సచివాలయంలోనూ కార్యకలాపాలు తెలుగులోనే సాగాలి.
- ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే వెలువడాలి.
- అన్ని న్యాయస్థానాల్లోనూ తెలుగును ఉపయోగించాలి.
- విద్యార్థి అభిమతాన్ని బట్టి పీజీ స్థాయిలో తెలుగులో సమాధానాలు రాసే అవకాశం కల్పించాలి.
- అధికార భాషా సంఘం స్వతంత్రంగా పనిచేసే వ్యవస్థ కల్పించాలి.
- ప్రజా సంస్థలు, పారిశ్రామికరంగంలోని సంస్థలలో పాఠశాల స్థాయి వరకు తెలుగు మాధ్యమంగా చదివిన వారిని తీసుకోవాలి.
- తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రెవెన్యూ జిల్లా వారీగా సమితులను ఏర్పాటు చేయాలి.
- జాతీయ పర్వదినాల్లో జెండావందనాల సందర్భంలోగాని, సభలూ, సమావేశాలుగానీ తెలుగులోనే కార్యక్రమాలు కొనసాగించాలి.
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ తదితర పరీక్షల్లో తెలుగును ప్రోత్సహించాలి.

పిల్లల్లో ఉత్సాహం నింపాలి

– మల్లేశంస్వామి, భాషోపాధ్యాయుడు



బాల్యం నుంచే చిన్నారులకు భాష నేర్చుకోవాలన్న ఉత్సాహం కలుగజేయాలి. ఒకనాటి ఉమ్మడి కుటుంబాలలో అమ్మమ్మ, నానమ్మలు పిల్లలకు కథలు, పద్యాలు చెప్పటంలోని అసలు ఆంతర్యం ఇదే. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఇప్పటికైనా బాలసాహిత్యం విస్తృతం కావాలి. భాషను రక్షించుకోవడానికి మన ముందున్న ప్రధాన సాధనమిదే. పిల్లలకు సాహిత్యాన్ని పరిచయం చేయాల్సిన ప్రధాన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంది.

బాలసాహిత్యాన్ని ప్రోత్సహించాలి..


– దొరవేటి చెన్నయ్య, కవి, రచయిత



బాల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తే తెలుగు వెలుగుతుంది. దశాబ్దాల క్రితం పుంఖాలు పుంఖాలుగా తెలుగులో వెలువడిన బాలసాహిత్యం ప్రభావం అంతాఇంతా కాదు. రేడియో అన్నయ్య రూపొందించిన 'బాల', చక్రపాణి 'చందమామ' ఆరోజుల్లో పిల్లల్ని పెద్దల్ని కట్టిపడేసేవి. 'బాలమిత్ర', 'బొమ్మరిల్లు' ఇత్యాది పత్రికలు లేని ఇల్లు ఆరోజుల్లో కనిపించేవి కావంటే అతిశయోక్తి కాదు. వినోదంతో పాటు విజ్ఞానం, సృజనాత్మకత ఆయా రచనల ద్వారా అలనాటి చిన్నారులకు అందేవి. ఆ కథలు చదివి, విని తాము అలా రాయాలని ప్రతి కుర్రాడు కలం పట్టేవాడు.

ఆంగ్ల మాధ్యమం.. తెలుగు వికాసం..!

న్యూస్‌టుడే, బషీరాబాద్



పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా ఆంగ్ల మాధ్యమం చదువులు కొనసాగుతున్నాయి. కొన్ని పాఠశాలలు తెలుగు మాట్లాడితేనే తప్పనే విధంగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ కొందరు విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో విద్యాభ్యాసం కొనసాగిస్తూనే మాతృభాషపై పట్టు వదలకుండా సత్తా చాటుతున్నారు. బషీరాబాద్ మండలం గొట్టిగకుర్దు ఉన్నత పాఠశాలకు చెందిన అయిదుగురు ఆంగ్లమాధ్యమం విద్యార్థులు తమ ఆరోతరగతి నుంచి ఏటా తరగతి పరీక్షల్లో తెలుగులో 100 మార్కులకు 100, 99 మార్కులు సాధించి మాతృభాషపై ఉన్న మమకారాన్ని చాటుతున్నారు. పద్యాలు చదవడం, కవితలు రాయడం, పద ఉచ్చారణలోనూ తమ ప్రత్యేక చాటుతున్నారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగులో ప్రతిభ చూపిస్తున్న విద్యార్థుల అభిప్రాయ మాలిక.

తరగతి పరీక్షల్లో వంద శాతం మార్కులు సాధిస్తున్న విద్యార్థులు

తెలుగు భాషంటే ఇష్టం

– అంబిక, పదోతరగతి, గొట్టిగకుర్దు.



తెలుగు భాషంటే నాకెంతో ఇష్టం. ఆంగ్లమాధ్యమంలో చదువుకుంటున్నప్పటికీ మాతృభాష తెలుగులోనే వందకు వంద మార్కులు తెచ్చుకుంటాను. పాఠశాలలో నిర్వహించి అన్ని రకాల తెలుగు పరీక్షలో వందకు వంద మార్కులు సాధిస్తాను. మా ఇంట్లో అందరూ తెలుగులోనూ మాట్లాడుకుంటాం. ఆంగ్లం వచ్చినప్పటికీ తెలుగుకే ప్రాధాన్యం ఇస్తాం.

చక్కగా రచనలు చేయవచ్చు

– భవానీ, ఎనిమిదోతరగతి, గొట్టిగకుర్దు.



తెలుగు భాషలో చక్కగా రాయడం నా సొంతం. మన భావాల్ని చిన్న చిన్న పదాలతో తెలుగులో చెప్పినట్లుగా ఇతర భాషల్లో చెప్పలేం. చదువుతో పాటు నా రాతకు మంచి మార్కులు వస్తాయి. తెలుగు భాషలో వ్యాసరచన, పద్యపఠనం వంటి పోటీలు ఉంటే తప్పనిసరిగా పాల్గొంటా. తరగతి పరీక్షల్లో తెలుగులో ఎప్పుడూ వందకు వంద మార్కులొస్తాయి.

సులభంగా అర్థం అవుతుంది

– శ్రీనివాస్, పదోతరగతి, గొట్టిగకుర్దు.



ప్రైవేటు పాఠశాల్లో చదివే వారు ఆంగ్లంలో ముందుంటారని నేనూ ఆంగ్ల మాధ్యంలో చేరాను. అయినప్పటికీ తెలుగు సబ్జెక్టులో మంచి మార్కులు సాధిస్తుంటాను. తెలుగులో రాయాలన్నా.. చదవాలన్నా తోటి విద్యార్థులకంటే నేనే ముందుంటాను. తెలుగు పాఠ్యాంశాలు ఎంతో లయబద్ధంగా ఉంటాయి. సులువుగా అర్థమవుతాయి. ఆంగ్ల భాషలో ఉన్న ఇతర సబ్జెక్టులు చదువుతున్నప్పుడు తెలుగులో మనసులో తర్జుమా చేసుకుంటూ ఉంటాను.

తోటి విద్యార్థులకు నేర్పుతుంటా

– సతీష్‌కుమార్, పదోతరగతి, గొట్టిగకుర్దు.



మాది బషీరాబాద్ మండలం కంసాన్‌పల్లి. గొట్టిగకుర్దు ఉన్నత పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో పదోతరగతి చదువుతున్నా. తెలుగు సబ్జెక్టులో వందకు 99 మార్కులు సాధిస్తుంటా. తెలుగు పద్యాలు చదవడం అంటే ఎంతో ఇష్టం. తెలుగు పాఠ్యాంశాల విషయంలో తోటి విద్యార్థులకు సహకారం అందిస్తుంటా. స్నేహితులందరూ తరగతిలో ఆంగ్లంలో మాట్లాడుకున్నా.. తర్వాత అంతా తెలుగులోనే మాట్లాడుకుంటాం.

గిరిజనం వాడుక మమకారం



ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా వేదికపై గిరిజన నాయకులు

- తండాల్లో సంప్రదాయ పదాలకే ప్రాధాన్యం
- ఉత్సవాల్లో సొంత భాషలోనే పాటలు

జిల్లాలో గిరిజనులు వాడే కొన్ని పదాలు.. వాటి అర్థాలు

రాంరాం - నమస్కారం
యాడి - అమ్మ
బాటి - రొట్టె
ధాన్- అన్నం.
గోర్‌బాయి - లంబాడీలు
వాతే- మాటలు
వాయ - పెళ్లి
బోర - బాలుడు
చోరీ - అమ్మాయి
సగాశెన -బంధువులు
లగవన్ - కూర

న్యూస్‌టుడే, దోమ

కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల తండాకు చెందిన హరిశ్చందర్ ఉన్నత చదువులు చదివి విద్యాధికారిగా సేవలందిస్తున్నారు. తెలుగుతో పాటు పలు భాషాలు మాట్లాడగలిగినా.. తమ వారు కనిపిస్తే 'యాడి..' అంటూ సంబోధిస్తారు. తమ గిరిజన భాషలోనే మాట్లాడేందుకు ప్రాధాన్యం ఇస్తారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుంటారు. గతేడాది ఆయన సొంతూరు బండెల్కిచర్లతండాలో గురు లోకమసంత్ దేవాలయం నిర్మించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సభలోనూ లంబాడ భాషలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఆయనతో పాటు వచ్చిన అతిథులు తమ సొంత భాషలోనే ఉపన్యాసాలు ఇచ్చారు.

భాషపై పట్టు.. ఉనికికి మెట్టు..

ఎంత ఉన్నత స్థితికి ఎదిగిన అమ్మఒడిలో అబ్బిన మాతృభాషపై ఉన్న మమకారం, ప్రావీణ్యం నేర్చుకున్న భాషలకు సాటిరాదంటారు గిరిజనం. భాషను కాపాడుకోవడం మన ధర్మం అని పేర్కొంటున్నారు. భారత దేశం వివిధ కులాలు, మతాలు, భాషలకు నిలయం. ఎవరి సంప్రదాయాలు వారివి. దేశంలో లిపిలేని భాషలు సుమారు 400 నుంచి 500 వరకు ఉంటాయి. ఇవన్నీ గిరిజన భాషలే. ఆయా జాతులు ఇప్పటికీ తమ భాష ఉనికిని చాటుతున్నారంటే వారికి భాషపై ఉన్న మమకారం అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో లంబాడాలే ఎక్కువ..

జిల్లాలోని పరిగి నియోజకవర్గం కుల్కచర్ల, దోమ, కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట, కొడంగల్ ప్రాంతాల్లోని 70 తండాలున్నాయి. ఆయా ప్రాంతాల్లోని వారంతా నిత్యం తమ వాడుక భాషలోనే మాట్లాడుకుంటూ ఉంటారు. ఆధునిక సాంకేతిక విప్లవం ఎంతగా విస్తరించినా వారి భాషాభిమానం తగ్గలేదు. ఆధునికులు వివాహాలు, పండుగల సందర్భంగా విభిన్న పోకడలు అనుసరిస్తున్నా.. గిరిజనం మాత్రం వారి భాషలోనే పాటలు పాటడం విశేషం. అంతేకాకుండా ఇటీవల పలువురు ప్రత్యేకంగా గిరిజన భాషలో ప్రావీణ్యం ఉన్న వారితో పాటలు రికార్డు చేయించి తమ భాషకు జీవం పోస్తున్నారు.

వలసలతో ప్రమాదం.

జిల్లా నుంచి చాలామంది గిరిపుత్రులు బతుకు తెరువు నిమిత్తం నగరాలకు వలస వెళ్తుంటారు. ఇలా వెళ్లిన వారు ఆ ప్రాంత భాషలోనే మాట్లాడాల్సి రావడంతో గిరిజన భాషాభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరుగుపడిన ప్రతిపాదన..

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయంలో కవి దివాకర్ల వెంకట అవధాని గిరిజన భాషకు లిపి(వర్ణమాల)ని తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. గిరిజన భాషల అభివృద్ధికి ప్రత్యేక అకాడమిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అయితే ఇది ఖర్చుతో కూడుకున్నదని కావడంతో ప్రభుత్వాలు ఈ అంశాన్ని పక్కన పెట్టారని లంబాడ హక్కుల పోరాట సమితి సభ్యులు పేర్కొంటున్నారు.

మా భాషను రక్షించుకుంటాం

– పురందాసు, ప్రధానోపాధ్యాయుడు



అమ్మభాషతోనే ఎదుటి వ్యక్తి భావాలు సులువుగా తెలుసుకునే వీలుంది. ఇతర భాషలెన్ని వచ్చినా ఆయా భాషల్లో భావ వ్యక్తీకరణ సరిగ్గా చేయలేదు. అదే మాతృ భాష అయితే ఎంతటి కఠిన పదాలు, సమస్యలైన సులువుగా అర్థం చేసుకుంటాం. ఎంత ఉన్నతంగా ఎదిగిన భాషను మరిచితే కన్నతల్లిని మరిచిపోయినట్లే. అందుకే మా భాషను రక్షించుకుంటాం.

కొందరు అవమానంగా భావిస్తున్నారు

– సేవ్యానాయక్, ఉపాధ్యాయుడు.



మాతృభాషను మించింది ఏదీ లేదు. ఇటీవల కొందరు తమ భాషలో నలుగురి ముందు మాట్లాడానికి అవమానంగా భావిస్తున్నారు. ఇదీ మంచి పద్ధతి కాదు. భాషను మనమే రాబోయే భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇప్పటికే గిరిజన సంస్కృతిని చాటి చెప్పే కట్టుబొట్టు క్రమంగా కనుమరుగవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భాష సైతం మరిచిపోవాల్సి వస్తుంది.


తినొచ్చు.. సైకిలూ తొక్కొచ్చు!



నగరంలో భిన్న పోకడలు

వైవిధ్యానికి ప్రాధాన్యమిస్తోన్న ఆహారశాలలు

సాధారణంగా ఏదైనా ఆహారశాలకు వెళితే ఏం చేస్తాం. మనం సూచించిన పదార్థాలు తెచ్చేవరకు కాలక్షేపం కోసం కాసేపు కబుర్లు చెప్పుకుంటాం. మరింత సమయం పడుతుందనుకుంటే పజిల్స్ ఆడుకుంటాం. కానీ సైకిల్ గురించి కూడా తెలుసుకోవచ్చు అంటోంది ఓ కేఫ్. అంతేకాదు వడ్డించేవరకు అలా తొక్కుకుంటూ రావొచ్చు. అద్దెకు తీసుకోవచ్చు.. నచ్చితే అక్కడే సైకిల్ కొనుక్కోవచ్చు.



ఈనాడు, హైదరాబాద్

నగరవాసుల అభిరుచులకు తగ్గట్టుగా స్థానిక, దేశీ, విదేశీ రుచులను అందించేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఆహారశాలలు వెలుస్తున్నాయి. ఇటీవల కాలంలో పలు సంస్థలు తమ శాఖలను హైదరాబాద్‌లో ప్రారంభించాయి. రుచులతో పాటు సరికొత్త పోకడలను తీసుకొస్తున్నాయి. దేశంలో చెన్నైలో మొదటగా ప్రారంభమైన సిక్లో కేఫ్.. గత ఏడాది ఆఖరులో నగరంలోనూ ఏర్పాటైంది. రుచుల విందుతో పాటు సైక్లింగ్‌పై అవగాహన కల్పిస్తోంది.

అలంకరణ ప్రత్యేకం

ఈ ఆహారశాలలో మిగతా వాటికి భిన్నంగా అలంకరణ మొత్తం సైకిల్ చుట్టూనే తిరుగుతుంది. లోపల అడుగు పెట్టిన దగ్గర్నుంచి సైకిల్ విశేషాలే అడుగడుగున కన్పిస్తుంటాయి. సైక్లింగ్ గురించి మనకు తెలియని చాలా సంగతులను బంజారాహిల్స్‌లోని ఆ సంస్థలో విందు ఆరగిస్తూ తెలుసుకోవచ్చు.


వారికి అడ్డా

ఆరోగ్యం, సరదా కోసం సైకిల్ తొక్కడం మొదలెట్టినా ప్రొఫెషనల్‌గా తీసుకునేవాళ్లూ ఉన్నారు. ఇలాంటి వారికి సమాచారం, ఇప్పటికే అలాంటి పోటీల్లో పాల్గొన్నవారి అనుభవాలు ఎంతో అవసరం. ఈ రెండింటికి వేదికగానూ ఉంటూ సైక్లిస్టులు మరింత నైపుణ్యంగా రాణించేందుకు ఉపకరిస్తుండడం విశేషం. వారం వారం అంతా కలిసి రైడ్స్‌కు వెళ్లేందుకు వేదికగానూ మారింది.

ఎన్నెన్నో..

సైకిళ్ల గురించి.. కొత్తగా వస్తున్న వాటి ధరలు వింటే ఆశ్చర్యపోక తప్పదు. వాటి ధరలు ద్విచక్రవాహనాలు, కార్లతో పోటీపడుతున్నాయి. దేశీయ మోడల్స్‌తో పాటు విదేశీ రకాలు మార్కెట్‌లోకి వచ్చాయి. రూ.10వేల నుంచి రూ.2.97 లక్షల వరకు పలుకుతున్నాయి. రూ.3లక్షలా అని నోరెళ్లబెడితే రూ.5 లక్షలవీ ఆర్డర్‌పై తెప్పిస్తామంటున్నారు. ఉపయోగించే సాంకేతికత, సామగ్రిని బట్టి సైకిళ్లలోనూ హైఎండ్ మోడల్స్ ఉన్నాయి. ఇవన్నీ కేఫ్‌లో చూడొచ్చు. ఇక అందరూ ఖరీదైన సైకిళ్లను కొనలేకపోవచ్చు. అలాగని వాటిపై ఆశ వదులుకోనక్కర్లేదు.. గంట, రోజు, నెలకు అద్దెకు తీసుకుని ముచ్చట తీర్చుకోవచ్చు. ఖరీదైన సైకిళ్లు కాబట్టి అద్దెలు కొంచెం ఎక్కువే.

అవగాహన పెరుగుతోంది



- అశీష్ తడాని, సీఈవో, సిక్లో కేఫ్

నగరంలో సైక్లింగ్‌పై అవగాహన పెరుగుతోంది. సిటీ వాసులు తరచూ రైడ్స్‌కు వెళుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో ఇంకా విస్తృతమవుతుంది. ఈ దృష్ట్యా ఔత్సాహిక సైక్లిస్టుల కోసం సిక్లో కేఫ్ ఏర్పాటు చేశాం. నిజానికి ఇది ఆహారశాల. కోరుకునే రుచులను వడ్డించడంతో పాటు సైకిల్‌కు సంబంధించిన సమస్త సమాచారం, కొత్త మోడళ్ల వివరాలన్నీ లభిస్తాయి.



వచ్చేదెంత.. పోయేదెంత!

● సరఫరా నష్టాలపై జలమండలి దృష్టి

● డాకెట్ ఆధారంగా పక్కాగా నీటి ఆడిట్

> **ఇదీ లెక్క...**
> **నగరంలో నల్లాలు 9.65 లక్షలు**
> **సరఫరా చేస్తున్న రోజూ నీళ్లు 420 మిలియన్ గ్యాలన్లు**
> **రోజూ సరఫరా నష్టాలు 40 శాతం**

ఈనాడు, హైదరాబాద్: నగరంలో జరుగుతున్న నీటి సరఫరా నష్టాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని జలమండలి భావిస్తోంది. సరఫరా చేస్తున్న నీటిలో దాదాపు 60 శాతం నీటికి మాత్రమే బిల్లులు వసూలు అవుతున్నాయి. మిగతా 40 శాతం నీళ్లకు అసలు లెక్కలే ఉండటం లేదు. ఏళ్లుగా ఇదే తీరు నెలకొంది. ఫలితంగా జలమండలి భారీ స్థాయిలో నష్టాలను మూటగట్టుకుంటోంది. ఈ ప్రభావం అభివృద్ధి ప్రాజెక్టులో పడుతోంది. ముఖ్యంగా లీకేజీలు, అక్రమ నల్లాలు ఈ పరిస్థితి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో సరఫరా నష్టాల గుట్టు విప్పేందుకు జలమండలి సిద్ధమవుతోంది. ప్రతి డాకెట్ పరిధిలో పూర్తి స్థాయి నీటి ఆడిట్ చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధిత మేనేజరుకు పూర్తి బాధ్యత అప్పగించనున్నారు.

నగరంలో రోజు 420 మిలియన్ గ్యాలన్ల వరకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందులో 168 ఎంజీడీలకు(40 శాతం) నీటికి అసలు లెక్కలు ఉండటం లేదు. దాదాపు 1,200 కిలోమీటర్ల వరకు పాత సరఫరా వ్యవస్థ కారణంగా ఎక్కడ పడితే అక్కడ లీకేజీలు ఏర్పడుతున్నాయి. అక్రమ నల్లాలు కూడా బోర్డు నష్టాలకు ప్రధాన కారణమే. దీంతో నెలకు రూ.20-30 కోట్లు వరకు రెవెన్యూ నష్టాలను జలమండలి మూటగట్టుకుంటోంది. ఇందులో పది శాతం నష్టాలు తగ్గించిన సరే రూ.10 కోట్లు వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలనేది తాజా నిర్ణయం

ప్రత్యేక మీటర్ల ఏర్పాటు.. నగరంలో మొత్తం 9.6 లక్షల నల్లాలు ఉన్నాయి. 3-4 వేల నల్లాలను ఒక్కో డాకెట్‌గా విభజించారు. ప్రస్తుతం దాని ప్రకారమే నీటి బిల్లులు కూడా వసూలు చేస్తున్నారు. ఇక నుంచి ఈ డాకెట్లపై పూర్తిగా దృష్టి సారించనున్నారు. ఒక్కో డాకెట్‌లో సరఫరా చేసే నీళ్ల..వసూలు అవుతున్న బిల్లులు ఎంత? అనేది ఆరా తీయనున్నారు. ఉదాహరణకు పాతబస్తీలోని పలు డివిజన్‌లో 50-70 శాతం వరకు నష్టాలు ఏర్పడుతున్నాయి. ఇక పూర్తి స్థాయిలో అక్కడ ఆరా తీయనున్నారు. ఇందుకు ప్రత్యేక మీటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేనున్నారు. ప్రతి సర్వీసు రిజర్వాయర్ల వద్ద అవుట్‌లెట్ సమీపంలో ఆటోమేటిక్ మీటర్లను ఏర్పాటు చేస్తారు. దీంతో ఆయా ప్రాంతంలో ఎంత నీళ్లు రోజూ సరఫరా చేస్తున్నారనేది తెలుస్తుంది. నెల వారీ ఎంత నీళ్లకు బిల్లులు వసూలు అవుతున్నాయో కూడా ఆరా తీస్తారు. ఈ రెండింటి మధ్య తేడాను బేరీజు వేసి ఎక్కడ నష్టం జరుగుతుందో గురిస్తారు. అవసరమైతే ఆ ప్రాంతంలో ఇంటింటి సర్వే చేసి అక్రమ నల్లాలు, లీకేజీలు ఉన్నాయా? అనే విషయాన్ని ఆరా తీస్తారు. తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.

అటవీ బాట


అమ్రాబాద్‌కు మూషిక జింకలు



జింకలందు రకాలు వేరయా అన్నట్లుగా హైదరాబాద్ నగరంలోని నెహ్రూ జూ పార్కులో అనేకం కనువిందు చేస్తుంటాయి. కృష్ణ జింకలు, సాంబార్, హగ్ డీర్, బార్కింగ్‌డీర్, థామన్‌డీర్, చౌసింగా తదితర జాతులు ఉన్నాయి. మూషిక జింకలకైతే కొదవే లేదు. ఒకటి రెండు కాదు దాదాపు 200కు పైగా ఉన్నాయి.. 2010లో మూషిక జాతి జింకల సంతానోత్పత్తి కేంద్రం(మౌస్ డీర్ బ్రీడింగ్)గా ఈ జూపార్కును కేంద్ర జంతు సంరక్షణ సంస్థ(సీజడ్ఏ) గుర్తించింది. తొలుత రెండు మగ, మరో నాలుగు ఆడ మూషిక జింకలను ఈ కేంద్రానికి రప్పించారు. ఇవి తమ సంతతిని ఇబ్బడిముబ్బడిగా పెంచాయి. వీటిని జంతుమార్పిడి విధానంలో భాగంగా ఇతర జూపార్కులకు పంపించి కొత్త జంతువులను అధికారులు తెప్పించిన సందర్భాలున్నాయి. అయిదారేళ్ల వరకు జీవించే మూషిక జింకలు ఆరునెలల లోపు సంతానోత్పత్తి దశకు చేరకుంటాయి. వీటి ఆహారం పచ్చగడ్డి. ప్రస్తుతం ఇక్కడ ఉన్నవాటిలో కొన్నింటిని మహబూబ్‌నగర్ జిల్లా శివారు అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో వదిలిపెట్టాలని నిర్ణయించారు.. అటవీశాఖ అధికారుల సూచనల మేరకు త్వరలో వాటిని వదిలేందుకు సన్నాహాలు పూర్తిచేస్తున్నారు.

విచిత్ర స్నేహ బంధం

నెహ్రూ జూపార్కులో జంతువుల విచిత్ర స్నేహ బంధం కూడా ముచ్చట గొలుపుతుంటుంది. ఇక్కడ చుక్కల జింకలు(స్పాటెడ్‌డీర్) విస్తృతంగా ఉన్నాయి. ఎన్‌క్లోజర్లలోనే కాదు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తుంటాయి. వీటిలోని కొన్ని ధైర్యంగా పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దా కనిపిస్తుంటాయి. తమ పక్కన చెంగు చెంగున గంతులు వేసే వీటిని మగ సింహాలు ఏమీ అనవు. ఆడ సింహాలు మాత్రం వేటలో తమ పోకడను మానుకోకుండా జింకల మందను తరుముతుంటాయి. **–చార్మినార్, న్యూస్‌టుడే**



అదిగదిగో కొత్త ఉదయం

- దారి తప్పకుండా విద్యార్థులకు చేయూత
- రాచకొండ పోలీసుల 'నయా సవేరా'
- అమృత ఫౌండేషన్ కౌన్సెలింగ్ మంత్రం


ఈనాడు, హైదరాబాద్

ఉడుకు రక్తం.. తలచుకుంటే ఏదైనా సాధించొచ్చు.. కఠిన లక్ష్యాలను సైతం సుసాధ్యం చేయొచ్చు. కొండలను పిండి చేయొచ్చు. అయితే ఇదంతా సన్మార్గానికి ఉపయోగించుకుంటేనే సుమా. తమ తెలివిని, పరిజ్ఞానాన్ని ఏమాత్రం తప్పుడు మార్గాలకు ఉపయోగించినా భవిష్యత్తు అంధకారమే. తెలిసో తెలియకో ఎవరైనా దారి తప్పినా తిరిగి వారిని మనీషిగా మార్చడం అవసరం. అది సకాలంలో జరగకపోతే బతుకు అగమ్యగోచరంలో పడుతుంది. అందుకే రాచకొండ పోలీసులు ఈ విషయంలో ప్రత్యేక చొరవతో ప్రణాళిక రూపొందించారు. అందుకు అమృత ఫౌండేషన్ నిర్వాహకులు తగిన సహకారం అందిస్తున్నారు. ఆ బృహత్ కార్యమే 'నయా సవేరా'. కొత్త ఉదయం అనే అర్థమిచ్చే ఈ కార్యక్రమానికి ఇటీవలే బీజం పడింది.

మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలు, జూదం, క్రికెట్ బెట్టింగ్.. యువతను ఎక్కువగా ఆకర్షించే విష వలయాలివి. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు వీటి బారిన పడేందుకు అవకాశాలు ఎక్కువ. ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి ఇటీవల పరిణామాలు. అందుకే నగర శివార్లలోని ఇంజినీరింగ్ కళాశాలలపై దృష్టి సారించారు రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్. నయా సవేరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, ఘట్‌కేసర్.. తదితర ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. మాదకద్రవ్యాలతో పాటు ఇతర చెడు వ్యసనాలకు ఏదైనా కళాశాల విద్యార్థులు బానిసలుగా మారినట్లు తమ దృష్టికి వచ్చినా.. ఆ తరహా కేసుల్లో ఇరుక్కున్నా ఆయా విద్యాలయాల్లో అవగాహన సదస్సులు జరపాలని నిర్ణయించారు. ఇందుకోసం అమృత ఫౌండేషన్ సహకారం తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కళాశాలల్లో ఫౌండేషన్ నిర్వాహకురాలు దేవికారాణి ఆధ్వర్యంలో చైతన్యం కల్పిస్తారు. వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సమాజంలో ఎదురయ్యే అవమానాల గురించి వివరిస్తారు. అనంతరం ఆయా విద్యార్థుల కుటుంబసభ్యులను పిలిచి.. వారి సమక్షంలోనే కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. తద్వారా విద్యార్థుల్లో కనువిప్పు కలిగేందుకు ఆస్కారముంటుందని భావిస్తున్నారు. ఒకవేళ విద్యార్థులు అప్పటికే బానిసలైతే వారిని పునరావాస కేంద్రాల్లో చేర్పించేందుకు సహకారం అందిస్తారు. వారిని తిరిగి మామూలు మనుషులను చేసి.. జీవితాల్లో కొత్త వెలుగుల్ని నింపడమే నయా సవేరా లక్ష్యమని మహేశ్ భగవత్ తెలిపారు.



అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు



మాట్లాడుతున్న సీపీ మహేశ్ భగవత్

"దారి తప్పిన విద్యార్థులను ఎంత త్వరగా గుర్తిస్తే.. తిరిగి సన్మార్గంలో నడిపించే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయన్నది అమృత ఫౌండేషన్ నిర్వాహకురాలు దేవికారాణి మాట. ఈ విషయంలో తల్లిదండ్రులతోపాటు కళాశాలల నిర్వాహకులదే కీలక పాత్ర అని చెబుతున్నారు."

గుర్తించడమే కీలకం

దుర్వ్యసనాలకు బానిసలైన వారిని గుర్తించడమే నయా సవేరా కార్యక్రమంలో కీలకం. ఇందుకోసం ఇటీవలే కమిషనరేట్ పరిధిలోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాల్సిన బాధ్యత గురించి వివరించారు. అకడమిక్ విషయాలపై తరచూ ఆరా తీస్తుండడంతో పాటు నడవడికను గమనిస్తూనే వసతిగృహాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా డబ్బులు ఖర్చు చేసే విద్యార్థుల వైఖరిని గమనిస్తూ తల్లిదండ్రులను హెచ్చరించేలా కార్యాచరణ అమలు చేయబోతున్నారు. ఇప్పటికే నాలుగు కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించగా. . రాబోయే రోజుల్లో అన్నిచోట్ల జరిపేలా ప్రణాళికలు రూపొందించారు.

'టిమ్' ఆగిందా.. ఖాళీగా వెళ్లాల్సిందే!

ఇదీ నగర బస్సు పరిస్థితి ★ ఆర్టీసీలో ముద్రిత టిక్కెట్లు కరవు

ఈనాడు - హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. పాతవాటికి స్వస్తి చెప్పాలి. ఇలాగే ఆర్టీసీ కూడా ఆలోచించింది. ఆ క్రమంలోనే ముద్రిత టిక్కెట్ల బంచ్‌తో కేజీన్నర బరువుండే ఇనుప, అల్యూమినియం క్యారేజీని పక్కన పెట్టించి.. కండక్టర్లకు టిమ్ (టిక్కెట్ ఇష్యూ మిషన్ల)లను అందించింది. అయితే టిమ్ యంత్రానికి ఛార్జింగ్ అయిపోయినా.. మరే ఇతర సాంకేతిక సమస్యలతో కండక్టర్లు ఇబ్బంది పడకూడదని.. ముద్రిత టిక్కెట్లతో కూడిన బంచ్‌ను కూడా ముందుజాగ్రత్తగా అందజేస్తుంది. అయితే ఇప్పుడు ఆర్టీసీలో ముద్రిత టిక్కెట్లు అయిపోయాయి. రూ.1 నుంచి రూ.20 వరకూ వివిధ రకాల డినామినేషన్లతో 20 రకాల టిక్కెట్లు ఉండాల్సినచోట ఇప్పుడు ఒకటి రెండు రకాల ధరల టిక్కెట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో కండక్టర్లు అవస్థలు పడుతున్నారు. బస్సును ఆపేస్తున్నారు.

మూడు రకాల టిక్కెట్లు వచ్చినా..

ఆర్టీసీలో రూపాయి నుంచి రూ.20 వరకు ఉండాల్సిన డినామినేషన్లు ఇప్పుడు నాలుగైదు రకాల వరకే పరిమితమవుతున్నాయి. దీంతో దూరానికి సరిపడా టిక్కెట్లు ఇవ్వడం ఇబ్బందిగా మారుతోందని పలువురు కండక్టర్లు అంటున్నారు.



ఉదాహరణకు ఆర్డినరీ బస్సు కనీస టిక్కెట్ రూ.7 ఉండగా రెండు మూడు స్టాపులు దాటిన తర్వాత రూ.13 టిక్కెట్ ఇవ్వాలంటే ఇబ్బందిగా మారుతోందంటున్నారు. ఇటీవల మరీ ఇబ్బందిగా మారడంతో మరో రెండు, మూడు రకాల ముద్రిత టిక్కెట్లను అందుబాటులోకి తెచ్చారు. అయినా ముద్రిత టిక్కెట్ల జారీ చేయడంలో ఇబ్బందిగా ఉంది.

టిమ్ లేకుంటే భారీ నష్టం

ఉదాహరణకు పటాన్‌చెరు డిపో బస్సు హయత్‌నగర్‌కు వెళ్లిందనుకుందాం. అక్కడ టిమ్‌లో సాంకేతిక సమస్య వచ్చింది. అంతే అక్కడ నుంచి బస్సు ఖాళీగా డిపో వెళ్లాల్సిందే. లేదంటే హయత్‌నగర్ నుంచి పటాన్ చెరువు వెళ్లాల్సిన ఇంకో బస్సుకు సంబంధించిన టిమ్ మిషన్‌తో టిక్కెట్లు.. నేరుగా పటాన్‌చెరువుకు చేరుకునే విధంగా ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మధ్యలో మరెక్కడా బస్సు ఆపకూడదు. అయితే ఇలా నగరం ఆ శివారు నుంచి ఈ శివారుకు బస్సులు నడుపుతున్నప్పుడు మరీ ఖాళీగా పంపలేక సర్దుబాటు చేస్తున్నారు. డిపోలకు దగ్గరలో బస్సులుంటే.. మరెక్కడా టిక్కెట్ తీసుకోకుండా ఖాళీగా బస్సులను తీసుకురావాల్సిన పరిస్థితి.

రెండు టిమ్‌లైనా.. ఏటీఎం పెడితే సరి..

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత ముద్రిత టిక్కెట్లకు కొన్ని డిపోలు పూర్తిగా తిలోదకాలిచ్చాయి. ఇది మంచి పరిణామమే. ముద్రిత టిక్కెట్లతో బస్సుల్లో అనేక టిక్కెట్లు పడేసేవారు. ఇప్పుడు టిమ్‌లో ఒకే ఒక్క టిక్కెట్ ఇచ్చేస్తున్నారు. దీంతో రకరకాల టిక్కెట్లు ఇప్పుడు బస్సుల్లో కనిపించడంలేదు. కానీ టిమ్ పాడైతేనే ఇబ్బంది వస్తోంది. ఎంత దూరం నుంచి అయినా ఆ బస్సు ఖాళీగా వస్తుండటంతో ఇంధన వ్యయం, సిబ్బంది జీతాలను లెక్క వేస్తే రోజుకు రూ.వేలల్లో నష్టం ఉంటుంది. ఇలాంటి తరుణంలో రెండో టిమ్ ఇవ్వడం, లేదా ఏటీఎం కార్డు స్వైప్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తే ప్రయాణికులు ఇబ్బంది పడరు. కానీ అలాంటిదేమీ జరిగే అవకాశం కనిపించడం లేదు.



నిమజ్జన వ్యర్థాలపై...

మహా నజర్

- తొలగించేందుకు హెచ్ఎండీఏ కార్యాచరణ
- సాగర్ వద్ద 1,500 మంది కూలీలు.. యంత్రాలు

ఈనాడు, హైదరాబాద్

వినాయక నిమజ్జనానికి ముందే హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) అప్రమత్తమయింది.. హుస్సేన్‌సాగర్‌పై దృష్టి పెట్టింది. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా ఏర్పాట్లు చేశారు. వందలాది మంది కూలీలు, అత్యాధునిక యంత్రాల సాయంతో మూడో రోజు నుంచే రంగంలోకి దిగి పని షురూ చేశారు. చవితి ఉత్సవాల్లో ముఖ్యమైన నిమజ్జన ఘట్టం ఎక్కువగా సందడి హుస్సేన్‌సాగర్ వద్దే ఉంటుంది. ఖైరతాబాద్ మహా గణపతి మొదలు బాలాపూర్ గణనాథుడు సహా సుమారు 50 వేలకు పైగా విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేస్తారు. వ్యర్థాలు సాగర్‌లో పేరుకుంటాయి. హుస్సేన్‌సాగర్ ఇప్పుడిప్పుడే కాలుష్య కోరల్లో నుంచి బయట పడుతోంది. ఈ నేపథ్యంలోనే హెచ్ఎండీఏ చర్యలు తీసుకుంటోంది.

మూడో రోజు(ఆదివారం) నుంచే నిమజ్జన సందడి మొదలయింది. వ్యర్థాలను తొలగించే .బాధ్యతను టెండర్ ప్రక్రియ ద్వారా గుత్తేదారుకు హెచ్ఎండీఏ అప్పగించింది. ఈ ప్రక్రియలో 1,500 మంది కూలీలు.. 134 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటారు. జేసీబీలు, టిప్పర్లను ఎన్టీఆర్ మార్గ్‌లోని ఒకటి నుంచి ఎనిమిది నిమజ్జన వేదికల వద్ద మోహరించనున్నారు. ఇవేకాకుండా అత్యాధునిక యంత్రాలైన లాంగ్ బూమ్ ఎక్స్‌వేటర్, ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టర్ కమ్ స్కిమ్మర్, ఫ్లోటింగ్ బార్జ్ మౌంటెడ్ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు తొలగించనున్నారు. ఎక్స్‌వేటర్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వ్యర్థాలతో పాటు ఇనుము తదితరాలను ఒడ్డుకు చేరుస్తాయి. ఇక ట్రాష్ కలెక్టర్ పూజ సామగ్రి, నీటిపై తేలియాడే వ్యర్థాల పని పడుతుంది. ఒడ్డుకు చేర్చిన వ్యర్థాలను జేసీబీలు టిప్పర్లలోకి చేరుస్తాయి. లోయర్ ట్యాంక్ బండ్‌లో ఉన్న జీహెచ్ఎంసీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు.. అక్కడి నుంచి జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా వీలైనంత తొందరగా పనులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులు భావిస్తున్నారు. పదకొండో రోజు తర్వాత పనుల్ని మరింత వేగిరం చేయనున్నారు.

తగ్గొచ్చు... గతంతో పోలిస్తే వ్యర్థాల పరిమాణం తగ్గే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. నగరవాసుల్లో పర్యావరణంపై అవగాహన పెరిగింది. చాలా చోట్ల మట్టి గణపతుల్ని ప్రతిష్ఠించారు. ఎత్తులో పరిమితుల్ని పాటించారు. ట్యాంక్‌బండ్‌పై కాకుండా స్థానికంగా ఉండే చెరువులు, కుంటల్లోనే నిమజ్జనం చేసే అవకాశముందని భావిస్తున్నారు. జీహెచ్ఎంసీ ప్రత్యేక నిమజ్జన కోనేరులను సిద్ధం చేసింది. గతంలోనూ 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలు వెలువడే అవకాశముందని అధికారులు అంచనా వేసి.. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. చివరి రోజు వరకు 2,181 మెట్రిక్ టన్నులే తొలగించారు. ఈసారి ఆ పరిమాణం ఇంకా తగ్గుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

సంవత్సరం	తొలగించిన వ్యర్థాలు (మె.టన్నుల్లో)	వ్యయం (రూ.లక్షల్లో)
2013	3,723	16.21
2014	3,740	22.00
2015	4,250	25.00
2016	2,181	19.50

Junior Inter

STUDY PLAN

Physics

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,

  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

  iv) $PV = nRT$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...

బిట్టు: ఎందుకు?

కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...

బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.

కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?

రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?

a



b



c



ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క☐
2. Dream క☐
3. Elephant క☐
4. Eye క☐
5. Frog క☐
6. Stick క☐
7. Story క☐
8. Pen క☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరొకటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం

చిలిపి ప్రశ్న: ఫోన్‌లో! ఎవరు భిన్నం: a

ఉప ప్రణాళిక సక్రమంగా అమలు చేయాలి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: దళిత, గిరిజన ఉప ప్రణాళికను సక్రమంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల ఐకాస డిమాండ్ చేసింది. ఐకాస 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బషీర్‌బాగ్‌లో రాష్ట్ర స్థాయి దళిత, బహుజన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకాస వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల చంద్రమౌళి, కన్వీనర్ బొజ్జ యాదగిరి, సిద్ధి మల్లేశం, నాగంపెల్లి కనకయ్య, కంపల్లి జగదీశ్వర్ తదితరులు మాట్లాడారు. దళితులపై దాడులు జరుగుతున్నా వారి పక్షాన మాట్లాడేందుకు దళిత ప్రజా ప్రతినిధులు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల వృత్తులకు చేయూతనిచ్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ.. దళిత వృత్తులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

వ్యర్థాలతో చెరువు నీరు కలుషితం: రాస్నం గ్రామస్థుల ఆందోళన

ధారూర్, న్యూస్‌టుడే హేచరీస్ నుంచి వెలువడే వ్యర్థాలు చెరవు నీటిలో చేరుతున్నట్లు రాస్నం గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆ పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. కొన్ని సంవత్సరాల క్రితం గురుదోట్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం అంపల్లి పరిధిలో ఓ హేచరీస్ సంస్థ నెలకొల్పారు. అక్కడ కోళ్ల వ్యర్థాలను తీసుకొచ్చి కుప్పలుగా నిల్వ చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ వ్యర్థాలు కరిగి యాలాల మండల పరిధిలోని రాస్నం గ్రామ సమీపాన ఉన్న గంగిరెడ్డి చెరువులో చేరుతున్నాయని ఆరోపించారు. చెరువులో నీరు పశువులు తాగి అనారోగ్యం బారిన పడి మృతి చెందుతున్నాయని వాపోయారు. చెరువులో ఉన్న చేపలు సైతం పెరగడం లేదన్నారు. చెరువు ఆయకట్టు పరిధిలో 300 ఎకరాల వరకు పంటలు ఉన్నాయని, కలుషిత నీటిని పంటలకు వినియోగించుకోలేకపోతున్నామన్నారు. పరిశ్రమలో నుంచి వస్తున్న వ్యర్థాలు బయటికి రాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని పరిశ్రమ మేనేజర్ తోట రామారావుకు తెలిపారు. లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. వాతావరణం అనుకూలించగానే చర్యలు చేపడతానని సంస్థ మేనేజర్ వారికి హామీ ఇవ్వటంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాటినీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰ , 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తశతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.



కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24 -35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు, చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు, వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటిమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

9న జాతీయ లోక్ అదాలత్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబరు 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకటకృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులందరు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యాలయానికి వచ్చి కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

EENADU CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



EENADU KODANGAL-8008533188

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

పట్టణ, మండల కేంద్రాలలో గల (T) meeseva TS Online, SBI, Counters, Internet cafe లలో మొ॥లగు online సేవలు అందించే కేంద్రాలలో GST SUVIDHA KENDRA లను ప్రారంభించి అదనపు ఆదాయాన్ని ప్రారంభించండి. Cell 9666282900, MBNR.

FURNITURE& FURNISHING

టేకు దూలాలు సైజ్ కట్టెలు:, పాత ఇల్లు కూలగొట్టబడి తీసిన టేకు దూలాలు 20 కట్టెలు వంద వరకు, మరియు పాత బండలు అమ్మబడును. కావాల్సిన వారు సంప్ర: 9052220363.

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంపెక్ల్ ఎదురుగా ✆ 9676804819.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్ర॥ 96188 53326.

REAL ESTATE

LAND FOR SALE

9.8 Acres of clear Deed land available in Mahabubnagar main town, Less than 0.5 KM from Collector's office. 60' feet wide road with East facing entrance.2 Acres of slot also can be considered for intersted Parties. Direct Accessibility form main road from East. Cont. 9848636131, 9848623513.Email. tirupatirao.63@gmail.com

0.29 Acres/1400 yards of land available in Mahabubnagar Main Town, less than 0.5 KM form Collectors's Office. 60' feet wide road with East facing entrance. Cont. 9848636131, 9848623513, Email: tirupatirao.63@gmail.com.

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala converted land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

0.67 Acres/3400 Yards of land available in Mahabubnagar Main town, Less than 0.5 KM from Collector's office, 60' feet wide road with East facing Entrance, Cont. 9848636131, 9848623513. Email. tirupatirao.63@gmail.com



వనపర్తి జిల్లా, వీపనగండ్ల మం, కల్వరాల గ్రామంలో మామిడి. మోసంబి, సపోట తోటలు మరియు 6ఎ.తరిపొలము మొత్తము 22ఎ. 2బావులు, బోరు మరియు భీమ కెనాల్‌తో సమృద్ధికరమైన నీరు కలిగిన భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర॥ ఫోన్: 8008771188.

JOBS

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com web site: www.krushitek.com

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

S.K.V.R కంపెనీలకు BSC కెమిస్ట్రీ, ITI ఆల్‌ట్రేడ్స్ హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కావలెను. జీతం: 10,000/- to 17,000/- PM రూం+మీల్స్ సౌకర్యం. ✆ 9705549598/ 9553633437.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రి ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

ఇఫ్‌కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ యందు మహబూబ్‌నగర్ ఏరియాలలో పనిచేయుటకు, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98481 82135, 80741 44324.

కొత్తకోట 7 హిల్స్ హోండా బైక్ షోరూం నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటీవ్‌లు, మెకానిక్‌లు, వాషింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. 9949158126, 9848919676.

ఆఫీస్ బాయ్ వెంటనే కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: నలంద ఆటోస్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్. Cont. 9949765396, 9700783283

7th, 10th, ఇంటర్ (P/F) చదివిన స్త్రీ॥పు॥ లకు మా కంపెనిలో శిక్షణ & ఉద్యోగాలు రూంఫ్రీ, బైక్ కలదు. ఫీజులేదు. Cell: 9866513665, 8008456578.

మీ జిల్లా మండలాల్లో ఉద్యోగం కొరకు 10th, Inter, Deg, ITI (స్త్రీ/పు) కావలెను. జీ: 8-10 వేలు.మీ ఫోన్/పోస్టల్ అడ్రస్ SMS చేయండి. శార్వాణిగ్రూప్స్, wgl. 8008950772.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 7799899869, 8142004925.

అనుభవం గల ల్యాబ్ టెక్నిషియన్స్ స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, ఆయమ్మలు 24గం॥లు పనిచేయుటకు కావలెను. సాయిరత్న హాస్పిటల్, క్రొత్తబస్టాండ్, వనపర్తి. ✆ 08545-233311.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

Good day's (TM) Marketing నందు పనిచేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. Salary+TA & DA ఇవ్వబడును. అర్హత: 10th ఆపైన 18సం॥లపైన వారు సంప్ర॥ (Opp) DEO Office, MBNR. ✆ 9985864070.

FACULTY / TEACHERS

Wanted Teachers III to V E/M. English and EVS. VIII to X T/M Physics and Maths Dayananda Vidyamandir High School, Brahmanawadi, MBNR. 9441301865.

Wanted Lady Teachers to teach Nur-7th E/M All subjects. & experienced Clerk, 1 Mother teacher, Sri Harsha Vidyanikethan, Goud's Colony, I Town, Mbnr. 9700571428, 9154693938.

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు



మొక్కకు నీరు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి, న్యూస్‌టుడే : ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటి హరితహార లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని వెలగొండ, దగడపల్లి, పెద్దదగడ, లక్ష్మిపల్లి గ్రామాలలో హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హరితహార కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలియజేశారు. అక్టోబర్ 31 నాటికి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తామని తెలిపారు. వెలగొండ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నాణ్యంగా లేవని సన్న బియ్యం బదులు లావు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలకు నూతన భవానాలను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. లక్ష్మిపల్లి గ్రామానికి బీటి రోడ్డును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రా రెడ్డి, జిల్లా అటవిశాఖాధికారి ప్రకాష్, సెక్షన్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏపీవో అక్తరున్నీసా బేగం, సర్పంచులు ఖాదర్ యాదవ్, బీచుపల్లి యాదవ్, ప్రమీల జడ్పీటీసీ మాజీ సభ్యులు కృష్ణప్రసాద్, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి..

పెద్దకొత్తపలి : హరితహారం కార్యక్రమం క్రింద మొక్కల పెంపకానికి తమ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండలంలోని కల్వకోలు, సాతాపూర్‌లో హరితహారం క్రింద మొక్కలు నాటారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్ రావు, జడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీడీవో విజయకుమార్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రభుత్వమే వెన్నుపోటుదారు

మహాధర్నాలో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, వేదికపై మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి తదితరులు

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు ప్రభుత్వమే ప్రధాన వెన్నుపోటుదారు అని, ఇక్కడి ప్రాంత ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు రాకుండా ఎన్నో కుట్రలు పన్నుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అఖిల పక్షం, పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సాగునీటి కోసం కల్వకుర్తిలో రైతులు, మహిళలతో కలిసి పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపడమే కాకుండా భూములను కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం చెల్లించటంలోనూ అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన ప్రభుత్వం ఉత్తర తెలంగాణను ఓ విధంగా దక్షిణ తెలంగాణను మరో విధంగా చూడటంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కేఎల్ఐ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయకపోవడానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేఎల్ఐ పంపుహౌజ్‌వద్దనే పాలమూరు పంపులను ఏర్పాటు చేయటం వల్లా కేఎల్ఐ ప్రాజెక్టుకే ముప్పు ఉందని నిపుణులు మొత్తుకొన్నా కమీషన్లకు ఆశపడి ప్రణాళికను మార్చడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలు, వ్యతిరేక విధానాలను ఉద్యమాలతోనే తిప్పికొట్టాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టు నుంచి నార్లాపూర్‌కు నీరు తరలించే ప్రయత్నాన్ని అడ్డుకోవటానికి ప్రజలు, రైతులు సిద్ధం కావాలని కోరారు. ఐకమత్యంతోనే ప్రభుత్వం మెడలను వంచగలుతామన్నారు. అనంతరం ఆర్డీవో రాజేష్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామిగౌడ్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఆంజనేయులు, పరశురాములు, జంగయ్య, రాజేందర్, రమేష్, గంగాధర్, జగన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలవనరుల పెంపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలో భూగర్భ జల వనరుల పెంపునకు అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని రాష్ట్ర భూగర్భ జలవనరుల బోర్డు సంచాలకులు సుబ్బారావు తెలిపారు. సోమవారం డ్వామా కార్యాలయంలో భూగర్భ జల వనరుల పెంపుపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అయిదేళ్లకు ఒకసారి పాలమూరు జిల్లాలో కరవు పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యవసాయం చేయడానికి బోరు బావులు, వర్షంపైనే ఆధారపడి పంటలు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులు వేసిన పంటలకు సరిపడా భూగర్భ జలం లేక పంటలు ఎండిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయని చెప్పారు. ఉపాధి హామీ నుంచి వాటర్‌షెడ్ల ద్వారా కురిసిన వర్షం నీటిని నిల్వ చేసుకోవడానికి చెక్ డ్యాంలు కట్టుకోవాలన్నారు. అందుకు అనువుగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు తక్కువ నీటితో పండించే పంటలు సాగు చేయాలన్నారు. అందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా భూగర్భ జల వనరుల అధికారులకు, వాటర్ షెడ్ సిబ్బందికి, వ్యవసాయ, ఉద్యానవన, ఆర్‌డబ్ల్యూఎస్, మైనింగ్, తదితర సిబ్బందికి, అధికారులకు తెలంగాణ భూగర్భ జల వనరుల రాష్ట్ర బోర్డు సీనియర్ శాస్త్రవేత డాక్టర్ పండిత్ మధునూరే సలహాలను, సూచనలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర భూగర్భ జలవనరుల బోర్డు సభ్యుడు పీఎన్ రావు, డీఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, భూగర్భ జలవనరుల శాఖ జిల్లా సహాయ సంచాలకులు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.